కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 18, సెప్టెంబర్ 2026 16 పేజీలు



16లో

దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



లక్ష్యం

ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ

2లో

ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజా పాలన అందిస్తున్నాం

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అలాంటివి

రైతాంగ అభివృద్ధి నూతన సంక్షేమ పథకాలతో దేశంలో ముందంజ

పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్

కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ పేర్కొన్నారుగురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వై ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ పాల్గొన్నారు.

సింగరేణి భూములకు పట్టాల

బాట..!

ప్రత్యేక కమిటీ పరిశీలనతో కదలిక

22ఏలో ఉన్న భూములపై సమగ్ర విచారణ

కార్మికుల నివాస స్థలాలకు హక్కులపై ఆశలు

అర్హతే ప్రాతిపదిక.. ప్రతి దరఖాస్తుపై పరిశీలన



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి బొగ్గు బెల్ట్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూములు, నివాస స్థలాల సమస్యకు పరిష్కార మార్గం కనిపిస్తోంది. బొగ్గు గనుల పరిధిలోని భూములపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. అర్హత ఉన్న చోట పట్టాలు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేయడంతో సింగరేణి కార్మికులు, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

2లో

ఆటలే ఊపిరిగా.. విజయాలే లక్ష్యంగా

అన్న టేబుల్ టెన్నిస్‌లో.. చెల్లెలు యోగాలో సత్తా

రాష్ట్రస్థాయికి పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు

తండ్రి క్రీడా స్ఫూర్తితో విజయాల బాటలో కోడారి శ్రీహంష్, శ్రీనిధి

పెగడపల్లి, ప్రభాతవార్త: చేతిలో పుస్తకం.. మరోవైపు క్రీడా సామగ్రి.. ఉదయం చదువులతో మొదలయ్యే వారి రోజు.. సాయంత్రానికి సాధనతో ముగుస్తుంది. ఆట అంటే సరదా కోసం కాదు.. లక్ష్యాన్ని చేరుకునే మార్గంగా భావిస్తున్నారు ఆ అన్నాచెల్లెళ్లు. ఒకరు టేబుల్ టెన్నిస్ రాకెట్‌తో మెరుస్తుంటే.. మరొకరు యోగా భంగిమలతో ఆకట్టుకుంటున్నారు.



2లో

ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజా పాలన అందిస్తున్నాం

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అలాంటివి

రైతాంగ అభివృద్ధి నూతన సంక్షేమ పథకాలతో దేశంలో ముందం జ

పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్

కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ పేర్కొన్నారుగురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వై ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, జగిత్యాల జిల్లా ప్రజలందరికీ నా హృదయ పూర్వక తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రాత్మక రోజు ఈ రోజు. ఈ చారిత్రక ఘట్టానికి 78 సంవత్సరాలు పూర్తై, 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. నాటి తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాలు, స్వాభిమాన ఆకాంక్షలు మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజా పాలన అందించడం, ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని, ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని చేరవేయడం మనందరి బాధ్యత. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడి సెప్టెంబర్ 1



నాటికి 1000 రోజుల ప్రజాపాలనను పూర్తి చేసుకుంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోంది. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం ఈ విజన్ ప్రధాన లక్ష్యం. గ్రామీణ తెలంగాణను బలోపేతం చేస్తూనే పట్టణ ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ద్వారా సమతుల్య ప్రగతిని సాధించాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. అభయహస్తం హామీలను దశలవారీగా అమలు చేయడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా, ప్రతి గ్రామం మరియు పట్టణం అభివృద్ధి చెందేలా ప్రజలకు చేరువైన పాలనను అందిస్తోంది. రైతులకు రైతు భరోసా, పంటలకు మద్దతు, మహిళలకు మహాలక్ష్మి, గృహజ్యోతి ద్వారా కుటుంబాలకు ఉపశమ నం, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరు పేదలకు సొంతింటి కల, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, పేదలకు మెరుగైన వైద్య సేవలు, యువతకు ఉద్యోగాలు-నైపుణ్యాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాల తో ప్రజా ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తోంది. ఈ 1000 రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రగతితో పాటు జగిత్యాల జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో జగిత్యాల జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేం దుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మీ ముందుంచుతున్నాను. ఈ కార్యక్రమం లో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆటలే ఊపిరిగా.. విజయాలే లక్ష్యంగా

అన్న టేబుల్ టెన్నిస్‌లో.. చెల్లెలు యోగాలో సత్తా

రాష్ట్రస్థాయికి పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు

తండ్రి క్రీడా స్ఫూర్తితో విజయాల బాటలో కోడారి శ్రీహంష్, శ్రీనిధి

పెగడపల్లి, ప్రభాతవార్త: చేతిలో పుస్తకం.. మరోవైపు క్రీడా సామగ్రి.. ఉదయం చదువులతో మొదలయ్యే వారి రోజు.. సాయంత్రానికి సాధనతో ముగుస్తుంది. ఆట అంటే సరదా కోసం కాదు.. లక్ష్యాన్ని చేరుకునే మార్గంగా భావిస్తున్నారు ఆ అన్నాచెల్లెళ్లు. ఒకరు టేబుల్ టెన్నిస్ రాకెట్‌తో మెరుస్తుంటే.. మరొకరు యోగా భంగిమలతో ఆకట్టుకుంటున్నారు. చిన్న వయసులోనే జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకుని రాష్ట్రస్థాయి వేదికకు చేరుకున్నారు.పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌కు చెందిన కోడారి శ్రీహంష్, శ్రీనిధి ఇప్పుడు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కూనారం గ్రామానికి చెందిన ఈ అన్నాచెల్లెళ్లు చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకుని నిత్యం సాధన చేస్తున్నారు. వారి విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం.. గురువుల మార్గదర్శకత్వం.. ముఖ్యంగా తండ్రి అందించిన క్రీడా స్ఫూర్తి ఉంది.

రాకెట్ పట్టిన అన్న.. రాష్ట్రస్థాయి బరిలోకి..

ఆరో తరగతి చదువుతున్న కోడారి శ్రీహంష్‌కు చిన్నతనం నుంచే టేబుల్ టెన్నిస్‌పై ఆసక్తి. ఆటపై ఉన్న మక్కువను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించడంతో సాధనకు శ్రీకారం చుట్టాడు. చదువుకు సమయం కేటాయిస్తూనే క్రమం తప్పకుండా టేబుల్ టెన్నిస్ సాధన చేశాడు. ఆటలో నైపుణ్యం పెంచుకుంటూ పోటీల్లో పాల్గొంటూ తన సత్తా చాటాడు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో శ్రీహంష్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. ప్రత్యర్థులకు దీటుగా ఆడుతూ తన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. దీంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు.చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి వేదికపై పోటీపడే అవకాశం రావడంతో శ్రీహంష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గెలుపు కోసం అతని సాధన మరింత ముమ్మరమైంది.

యోగా భంగిమలతో చెల్లెలి సత్తా..

అన్న క్రీడల్లో రాణిస్తుంటే.. చెల్లెలు కూడా తనదైన రంగాన్ని ఎంచుకుంది. మూడో తరగతి చదువుతున్న కోడారి శ్రీనిధికి యోగాపై ఆసక్తి. యోగా సాధనలో ఏకాగ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోంది. చిన్న వయసులోనే కఠినమైన భంగిమలను సాధన చేస్తూ పోటీల్లో పాల్గొంటోంది.రామగుండంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో శ్రీనిధి ప్రతిభ కనబరిచింది. తన ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది.

నాన్నే తొలి స్ఫూర్తి..

ఈ అన్నాచెల్లెళ్ల క్రీడా ప్రస్థానం వెనుక వారి తండ్రి కోడారి సంపత్ స్ఫూర్తి ప్రత్యేకంగా నిలుస్తోంది. సంపత్ స్వయంగా ఆర్చరీలో జాతీయస్థాయి క్రీడాకారుడిగా రాణించారు. ఆర్చరీ కోచ్ కొమురోజు శ్రీనివాస్ వద్ద శిక్షణ పొందిన ఆయన క్రీడల్లో ప్రతిభ కనబరచడంతో పాటు పోలీస్ శాఖలోనూ ఉద్యోగం సాధించారు. 2014లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.తాను క్రీడల్లో ఎదుర్కొన్న అనుభవాలు, సాధనలోని కష్టాలు, క్రమశిక్షణను పిల్లలకు వివరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ‘ప్రతిభ ఒక్కటే సరిపోదు.. దానికి పట్టుదల, సాధన తోడైతేనే విజయం సొంతమవుతుంది అనే స్ఫూర్తిని వారికి అందిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న పిల్లలు ఇప్పుడు తమకు నచ్చిన క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కుటుంబానికి గర్వకారణంగా మారింది.

గురువుల ప్రోత్సాహం.. పాఠశాల అండ..

శ్రీహంష్, శ్రీనిధి విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు శిక్షకుల పాత్ర కూడా కీలకంగా మారింది. కోచ్ కొమురోజు శ్రీనివాస్, సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పీఈటీ నరేష్ అందిస్తున్న శిక్షణతో వారు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు.చదువుతో పాటు క్రీడలకు పాఠశాల యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోంది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తోంది. దీంతో చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించే అవకాశాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుంటున్నారు.

చిన్న అడుగులు.. పెద్ద లక్ష్యాలు

విద్యార్థుల ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ అభినందించారు. చదువుతో పాటు క్రీడలు, యోగా వంటి సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ప్రతి చిన్నారిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని.. దానిని గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.శ్రీహంష్ చేతిలోని టేబుల్ టెన్నిస్ రాకెట్.. శ్రీనిధి సాధనలోని యోగా భంగిమలు వారి వయసును మించిన లక్ష్యాలను చెబుతున్నాయి. అన్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ బరిలోకి అడుగుపెడుతుంటే.. చెల్లెలు యోగా వేదికపై తన ప్రతిభను చాటేందుకు సిద్ధమవుతోంది. ఇద్దరి గమ్యం వేరు.. కానీ లక్ష్యం ఒక్కటే.. విజయం.చిన్న వయసులోనే క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని ముందుకు సాగుతున్న ఈ అన్నాచెల్లెళ్ల ప్రయాణం ఎంతోమంది చిన్నారులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. కుటుంబం అండగా.. గురువుల మార్గదర్శకత్వం తోడుగా.. పట్టుదలతో సాధన చేస్తే పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి చేరుకోవచ్చని శ్రీహంష్, శ్రీనిధి నిరూపిస్తున్నారు. రాష్ట్రస్థాయి వేదికపై మొదలవుతున్న ఈ కొత్త అడుగు.. రేపటి జాతీయస్థాయి విజయాలకు పునాది కావాలని వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తున్నారు.

సింగరేణి భూములకు పట్టాల బాట

ప్రత్యేక కమిటీ పరిశీలనతో కదలిక

22ఏలో ఉన్న భూములపై సమగ్ర విచారణ

కార్మికుల నివాస స్థలాలకు హక్కులపై ఆశలు

అర్హతే ప్రాతిపదిక.. ప్రతి దరఖాస్తుపై పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి బొగ్గు బెల్ట్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూములు, నివాస స్థలాల సమస్యకు పరిష్కార మార్గం కనిపిస్తోంది. బొగ్గు గనుల పరిధిలోని భూములపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. అర్హత ఉన్న చోట పట్టాలు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేయడంతో సింగరేణి కార్మికులు, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

ఏ ప్రాంతాలపై ప్రభావం?....

సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని ప్రాంతాలే ఈ పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా గనుల విస్తరణతో భూముల స్వరూపం మారిన ప్రాంతాలు, సింగరేణి అవసరాల కోసం గతంలో నమోదైన భూములు, కార్మికుల నివాస కాలనీలు, గనుల పరిసరాల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న కుటుంబాల స్థలాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉంది. అయితే ఏ గ్రామాలు, ఏ సర్వే నంబర్లు, ఎంత విస్తీర్ణం కమిటీ పరిధిలోకి వస్తాయన్నది ప్రత్యేక ఉత్తర్వులు, మార్గదర్శకాలు వెలువడిన తర్వాతే స్పష్టమవుతుంది.

22ఏలో ఉన్న భూములే కీలకం..

సింగరేణి ప్రాంతాల్లో ప్రధానంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల వ్యవహారమే కీలకం కానుంది. రికార్డుల నమోదు సమయంలో సర్వే నంబరు మొత్తం నిషేధిత జాబితాలో చేరి, అందులోని వాస్తవ యాజమాన్య భూములకు కూడా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సందర్భాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. మొత్తం భూమిలో కొంత భాగానికే నిషేధం వర్తిస్తే, మిగిలిన భాగాన్ని కూడా 22ఏలో ఉంచకుండా వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇదే విధానం సింగరేణి భూముల పరిశీలనలోనూ కీలకం కానుంది. రికార్డుల్లో ఉన్న వివరాలు, భౌతిక పరిస్థితి, సింగరేణి హక్కులు, వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూమి, పాత పత్రాలు వంటి అంశాలను సరిపోల్చాల్సి ఉంటుంది.

ఎవరికి పట్టాలు వచ్చే అవకాశం?.

ముఖ్యమంత్రి ప్రకటనలో అర్హతా ప్రమాణాల మేరకే సింగరేణి ప్రాంతాల దరఖాస్తులను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అందువల్ల గనుల పరిధిలో నివాసముంటున్న ప్రతి కుటుంబానికి ఆటోమేటిక్‌గా పట్టా వస్తుందని భావించడానికి అవకాశం లేదు. భూమిపై హక్కు లేదా దీర్ఘకాలిక అనుభవానికి సంబంధించిన చట్టబద్ధ ఆధారాలు, పాత రికార్డు లు, సింగరేణి లేదా రెవెన్యూ శాఖ రికార్డులు, నివాస వివరాలు వంటి అంశాలు పరిశీలనలో కీలకంగా మారే అవకాశం ఉంది. ప్రత్యేకించి సింగరేణి కార్మికులు ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తులు, గతంలో క్రమబద్ధీకరణ కోసం సమర్పించిన దరఖాస్తులు, 22ఏ కారణంగా నిలిచిపోయిన వ్యవహారాలు ముందుగా పరిశీలనకు వచ్చే అవకాశం ఉంది.

కమిటీ ఏం చేయనుంది?..

జిల్లా స్థాయి ఉన్నతాధికారుల కమిటీ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించనుంది. అవసరమైతే రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, సింగరేణి యాజమాన్యం వద్ద ఉన్న రికార్డులను సరిపోల్చే అవకాశం ఉంది. భూమి ప్రభుత్వానికి చెందిందా, సింగరేణి హక్కులో ఉందా, ప్రైవేటు పట్టా భూమా, కేవలం సాంకేతిక తప్పిదంతో 22ఏలో చేరిందా అన్నది విడివిడిగా పరిశీలించాల్సి ఉంటుంది.ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త 22ఏ విధానంలో సబ్‌కలెక్టర్ లేదా ఆర్డీవో స్థాయిలో విచారణ, భూ వివరాల గుర్తింపు, సంబంధిత రికార్డుల పరిశీలన, భూయజమానికి నోటీసు, అభ్యంతరాల స్వీకరణ వంటి ప్రక్రియలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సీఎం వివరించారు.

పట్టా చేతికి రావాలంటే..

కమిటీ ఏర్పాటు మొదటి అడుగు మాత్రమే. భూమి రికార్డుల పరిశీలన, హక్కుల నిర్ధారణ, 22ఏ నుంచి తొలగింపు లేదా క్రమబద్ధీకరణకు అనుమతి, అనంతరం పట్టా జారీ వంటి దశలు పూర్తి కావాల్సి ఉంటుంది. అందువల్ల సింగరేణి ప్రాంతాల్లోని కుటుంబాలు తమ వద్ద ఉన్న పాత పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, వారసత్వ పత్రాలు, పన్ను రశీదులు, సింగరేణి లేదా రెవెన్యూ శాఖకు సంబంధించిన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవడం అవసరం.మొత్తంగా చూస్తే.. సింగరేణి కోల్‌బెల్ట్ భూ సమస్యను ప్రత్యేకంగా పరిశీలించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం కీలక పరిణామమే. అయితే ఎవరికి పట్టా వస్తుంది? ఏ భూమి క్రమబద్ధీకరిస్తారు? ఏ భూమి 22ఏ నుంచి తొలగుతుంది? అన్నది కమిటీ పరిశీలన, భూ రికార్డుల నిర్ధారణ, ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పటివరకు స్పష్టమైనది అర్హత ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే ప్రక్రియ ప్రారంభం కానుండటం మాత్రమే.

యువతలో నైపుణ్యాభివృద్ధికి కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రాధాన్యం

టీ-హబ్, టీ-వర్క్స్‌ను సందర్శించిన మెట్‌పల్లి-కోరుట్ల విద్యార్థులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి-కోరుట్ల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక టీ-హబ్, టీ-వర్క్స్‌ను గురువారం సందర్శించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఈ సందర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆధునిక సాంకేతికత, స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలు, ప్రోటోటైపింగ్, డిజైన్, ఉత్పత్తుల తయారీ తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. టీ-హబ్‌లో స్టార్టప్ సంస్థలకు అందిస్తున్న మెంటరింగ్, సాంకేతిక సహకారం, వ్యాపారాభివృద్ధి అవకాశాలను తెలుసుకున్నారు. టీ-వర్క్స్‌లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు, ఉత్పత్తుల రూపకల్పన, తయారీ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనా విధానం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించి కొత్త విషయాలను నేర్చుకుంటూ భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.



ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చి, భవిష్యత్‌లో ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. టీ-హబ్, టీ-వర్క్స్ సందర్శన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు తెలిపారు. సాంకేతిక రంగంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా తమ భవిష్యత్ కెరీర్‌పై మరింత అవగాహన ఏర్పడిందన్నారు. ఇలాంటి అవకాశాలు కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పేద విద్యార్థికి అండగా సుహాసిని

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ఉదారత చాటుకున్నారు. హుస్నాబాద్‌కు చెందిన కొమ్ముల లక్ష్మీ కమల్ అనే విద్యార్థి నిరుపేద కుటుంబానికి చెందినప్పటికీ చదువులో విశేష ప్రతిభ కనబరిచాడు. 10వ తరగతిలో 9.7 జీపీఏ, ఇంటర్‌లో 970 మార్కులు సాధించిన కమల్.. ఇటీవల విడుదలైన నీట్‌యూజీ లో 499 మార్కులతో ఆలిండియా స్థాయిలో 91372వ ర్యాంక్, ఎస్సీ కేటగిరీలో 3730 ర్యాంక్ సాధించాడు. దీంతో ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. అయితే, కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో వైద్య విద్యను కొనసాగించడం ఆ విద్యార్థికి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తన పరిస్థితిని మాస్ సంస్థ దృష్టికి తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని వెంటనే స్పందించి, మాస్ సంస్థ ద్వారా ఆ విద్యార్థికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థి భవిష్యత్తుకు చేయూతనివ్వడం సమాజం పట్ల మన బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. చైర్‌పర్సన్ అందించిన ఈ సాయం తన వైద్య విద్యా ప్రయాణానికి ఎంతో ప్రోత్సాహంగా నిలుస్తుందని విద్యార్థి లక్ష్మీ కమల్, అతని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

మల్లాపూర్, ప్రభాతవార్త : సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుక లసందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో తో పాటు అన్ని గ్రామపంచాయతీలో ప్రభుత్వ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తాహసిల్దార్ రామచందర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో అమరవీరులు బలయితే మనకు తెలంగాణ వచ్చిందన్నారు.తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పారిశుద్ధం గురించి ప్రతిజ్ఞ చేశారు మనమేతి విధానం. ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, భుక్యా శేఖర్,అరికుప్పల చిన్న రాజం,ముత్యాల గంగా రాజం, కాషవత్తుల గంగా రెడ్డి,అల్లె లత చంద్రయ్య,ఏనుగు లక్ష్మి ఏ.వి.ఆర్,ఆశ కార్యకర్తలు ముద్దం సరిత, రమ,మాట్ల సుజాత,పారిశుధ్య కార్మికులు,సిబ్బంది, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై కేసు నమోదు

జర్నలిస్టుల ఫిర్యాదుతో మల్లాపూర్ పోలీసుల చర్య

మల్లాపూర్ ప్రభాతవార్త : ఓబులాపూర్, ఓబులాపూర్ తండా అటవీ ప్రాంతంలో అక్రమ టేకు కలప నరికివేతపై వార్తలు రాసినందుకు జర్నలిస్టులను ఫోన్‌లో బెదిరించి, బూతులు తిట్టిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.గ్రామస్థులు ఇచ్చిన ప్రెస్ నోట్ ఆధారంగా జర్నలిస్ట్ రుద్ర రాంప్రసాద్ పత్రికలో వార్త ప్రచురించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నల్ల రాజన్న మరో పాత్రికేయుడు మోర సతీష్ ఫోన్‌కు కాల్ చేసి తీవ్రంగా దూషించారు. వేధింపులు, బెదిరింపులపై జర్నలిస్టులు ఆడియో రికార్డింగ్ ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు నల్ల రాజన్నపై బీఎన్ఎస్ సెక్షన్ 292 (పబ్లిక్ న్యూసెన్స్) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.



ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు.

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రం తో పాటు మండలములోని వల్భాపూర్,మల్లన్న పల్లి తో పాటు పలుగ్రామాల్లో ప్రధానమంత్రి మోదీ జన్మదిన బిజెపి ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.నేడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూచే విధంగా కృషి చేస్తున్న నరేంద్ర మోదీ ఆయురారోగ్యాల తో ఉండి,దేశప్రజల సంక్షేమం కోసం కృషిచేయాలని కొనియాడారు.ఈ కార్య క్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్,బిజెపి నేతలు నరసిం హరాజు,పెద్ది మల్ల్ళా రెడ్డి,ఆదిరెడ్డి,దొమ్మాటి రాజమలు,మాజీ సర్పంచి కొమురయ్య తో పాటు వివిధ గ్రామాల నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు



ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దీపాలంకరణతో మోడీ పేరుతో సంకల్ప ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. మోడీ పేరును దీపాలతో అలంకరించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ పంతంగి రవిందర్ వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ, సొసైటీ డైరెక్టర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

అప్పు విషయంలో అవమానం.. వ్యక్తి ఆత్మహత్య



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : అప్పు తీర్చలేదనే నెపంతో తీవ్ర అవమానానికి గురిచేయడంతో మనోవేదన చెంది ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డి తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం... ఇరుకుల గ్రామానికి చెందిన బిజిలి రాజయ్య (45) తన కుమార్తె వివాహం కోసం రెండేళ్ల క్రితం గర్రెపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య వద్ద రూ.1 లక్ష అప్పుగా తీసుకున్నాడు. బాకీ చెల్లింపులో ఆలస్యం కావడంతో మల్లయ్య తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. రాజయ్య వద్ద ఉన్న పందులను తక్కువ ధరకు మల్లయ్య తీసుకోవడమే కాకుండా, మిగిలిన డబ్బుల విషయమై గర్రెపల్లిలో కుల పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. పంచాయితీలో పందుల ధర రూ.35,000గా నిర్ణయించి, మిగిలిన రూ.65,000ను నాలుగు నెలల్లో చెల్లించాలని ఒప్పందం చేశారు. అయితే, నాలుగు నెలల్లో డబ్బులు చెల్లించకపోతే ఇంటికి వచ్చి తాళం వేస్తానని, అవమానిస్తానని అందరి ముంద మల్లయ్య హెచ్చరించాడు. మనోవేదనకు గురైన రాజయ్య, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి భార్య బిజిలి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. . రాజయ్య మరణానికి కారణమైన మల్లయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బి. టెక్ విద్యార్థి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు



తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజీవ్ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక విద్యార్థి సంఘట న స్థలం లో స్పాట్ డెడ్ కాగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండల కేంద్రంలో ఉంటున్న ఎస్ ఆర్ రెడ్డి ప్రయివేట్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులు 11:20 గంటల సమయంలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల సమీపం లోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి వెళ్లి తిరిగి హాస్టల్ కు వస్తుండగా... గుర్తు తెలియని కారు ఢీ కొని ప్రమాదం జరిగినట్లు సమాచారం.ప్రమాద స్థలంలో ఒకరు మృతి చెందగా.. మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. అటు వైపు కుటుంబ సభ్యులతో వెళ్తున్న ఓ కారు యజమాని విద్యార్థుల పరిస్థితి చూసి చలించిన ఆయన తన కారు లో చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రికి తరలించినట్లు సమాచారం. మృతురాలు సిరిసిల్ల కు చెందిన శ్రీవిద్య, కాగా గాయపడిన విద్యార్థిని మంచిర్యాలకు చెందిన భావనగా పోలీస్ లు అనుమానం వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన సమయంలో మృతురాలు తో పాటు ముగ్గురు ఉన్నట్లు తెలిసింది. వారిలో ఇద్దరు అబ్బాయిలూ ఉన్నట్లు సమాచారం, మృతురాలి వివరాలు, ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాలిసి ఉంది. పోలీసు లు కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

దారుణం.. తండ్రి చేతిలో కొడుకు హత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండల రూరల్ పరిధిలోని ఒడ్డెర కాలనీ గ్రామంలో గురువారం సాయంత్రం దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది.కన్న తండ్రే తన కుమారుడిని గొడ్డలితో కొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం ఒడ్డెర కాలనీకి చెందిన సూర రాజయ్య తన కుమారుడైన వెంకటేష్ పై సాయంత్రం సమయంలో తీవ్ర ఆగ్రహంతో గొడ్డలితో తలపై దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలై రక్తం మడుగులో పడివున్న వెంకటేష్‌ను గమనించిన అతని సోదరుడు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆసుపత్రిలోని డ్యూటీ మెడికల్ ఆఫీసర్ వెంకటేష్‌ను పరీక్షించి, అతడు ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే మృతి చెందినట్లు ధృవీకరించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.ఘటన పై సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టి పరారీలో ఉన్న నిందితుడు రాజయ్యను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు.ఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

మేడిపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

అమరవీరులకు ఘన నివాళులు – ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కోసం, ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ, హైదరాబాద్ ప్రాంత చరిత్రలో అత్యంత కీలకమైన రోజని అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని, ప్రజలు ప్రజాస్వామ్య హక్కులు, స్వేచ్ఛ, భారత యూనియన్‌లో విలీనం కోసం ఉద్యమించారని తెలిపారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా ఉద్యమంలో రైతులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, దేశభక్తులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారని, అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. రజాకార్ల దౌర్జన్యాలు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో



విలీనం చేయడంలో అప్పటి భారత ఉప ప్రధాని, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1948 సెప్టెంబర్ 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో అనంతరం సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధు, లక్ష్మీపతి, హనుమాన్ చారి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు హనుమాన్లు, ఆదరమేష్, మాజీ ఎంపీటీసీ రాజు, చంద రమేష్, నరేందర్ రెడ్డి, సతీష్, రాజారెడ్డి, గణేష్, వెంకటేష్, అల్ల రాజేష్, బత్తుల రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుమల్లలో పోషణ మాసోత్సవాలు

మేడిపల్లి, ప్రభాతవార్త : జాతీయ పోషణ మాసం సందర్భంగా గురువారం రోజు పోరుమల్ల గ్రామం లొ సర్పంచ్ గుయ్య అంజన్న ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక మహిళా, తల్లి, కిషోర బాలికలు మంచి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, ఉప్పు, చక్కర, నూనె వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి ప్రణయ్, గ్రామకార్యదర్శి నవీన్ , ఏ న్ ఎం గణిత, కారోబార్ శ్రీనివాస్, సూపర్ వైసర్ షైని మాథ్యూ, అంగన్వాడీ టీచర్లు, విజయలక్ష్మి, శంకరమ్మ, రాధ, శ్రీలత, రవళి, తల్లులు పాల్గొన్నారు



ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో స్వర్ణకార క్మిక సంఘ ఆధ్వర్యంలో దైవిక వాస్తు శిల్పి సకల చరాచర సృష్టికి మూలకారకుడైన విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్, తోగేటి వెంకటరమణ, బెజ్జారపు రాజ్ కుమార్, విద్యారపు వెంకటస్వామి, బెజ్జరం శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్యామ్ సుందర చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

భీమారం, ప్రభాతవార్త: బీజేపీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో గురువా రం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు నాగం శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల లచ్చయ్య, బీజేపీ నాయకులు దుంపల నివేదిత మనోజ్‌రెడ్డి, లింగం గౌడ్‌తో పాటు జగన్‌రెడ్డి, లింగారెడ్డి, పెద్దారెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మన్నెగూడెంలో ఘనంగా అన్నదానం

భీమారం, ప్రభాతవార్త: భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వీర సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారం మండల తహసీల్దార్ కోట వసంత, తుల ఉమ లు హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామాల్లో యువత ఐక్యతతో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, వీర సేన యూత్ సభ్యులు బొడ్డు మహేష్, హనుమండ్ల దివాకర్, జక్కని ప్రణయ్, బైరి శశి, మణికంఠ, వికాస్, బొడ్డు హేమంత్, తొట్ల మనోజ్, కొక్కోర అభి, మహిపాల్, వాడకట్టు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం

భీమారం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. స్థి కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి స్వాతిసంజీవ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సమ న్యాయం...

కోరుట్ల, ప్రభాతవార్త : ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సమ న్యాయం చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజలు చేసిన పోరాటాలు త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ తోట గంగాధర్, నాయకులు బలిజ రాజిరెడ్డి, తెడ్డు విజయ్, వెంకటేష్, నేమూరి భూమయ్య, కటుకం దివాకర్, వెంకటస్వామి, ఎతిరాజం నర్సయ్య, అయిండ్ల గణేష్, ఎంబేరి సత్యనారాయణ, నజ్జు అమరేందర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

భాగ్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన నందయ్య, జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త : కథలాపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు అంబల్ల భాగ్యవతి ఇటీవల మరణించగా గురువారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కౌన్సిలర్ తోట గంగాధర్, నాయకులు రిజ్వాన్ పాషా, ఏళ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



కోరుట్ల వార్త



రాజా చౌరస్తాలో హరిబాబు దారుణ హత్య

కోరుట్ల, ప్రభాతవార్త : నిజామాబాద్ రాజా రాజేంద్ర చౌరస్తాలో కోరుట్లకు చెందిన హరిబాబు (28) దారుణ హత్యకు గురయ్యారు. కారులో దిగి వచ్చిన ఓ వ్యక్తి హరిబాబుపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేయగా ఈ దాడిలో హరిబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. గత ఐదు నెలల క్రితం భార్య, యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో నిందితుడు హరిబాబు ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చినట్లు సమాచారం. పాత కక్షలే హత్యకు కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : చేయూత పెన్షన్ల దరఖాస్తుల వెరిఫికేషన్‌లో భాగంగా గురువారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలో ఎంపీడీవో పోదెల రామకృష్ణ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలు, అర్హతలను పరిశీలించారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన ఆకుల స్వరూపకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 56వేల 5వందల చెక్కును గురువారం అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డు మెంబర్ ఆకుపత్తని నిరంజన్ లు లబ్ధిదారు ఆకుల స్వరూపకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

స్టేట్ లెవెల్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన కేపీస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : జగిత్యాలలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ అండర్17 చెస్ ఛాంపియన్‌షిప్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వరుసగా ఐదు రౌండ్లలో విజయాలు సాధించి టాప్5 విజేతలుగా నిలిచి, స్టేట్ లెవెల్ ఎస్జీఫ్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన కేపీస్ విద్యార్థులు విగ్నేష్, శ్రీకీర్తన, వేదశ్రీ లను స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, టీచర్స్, చెస్ కోచ్ మాస్టర్‌మైండ్ అజయ్, అధ్యాపకులు అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ కేపీస్ విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కరెస్పాండెంట్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.



కాశీ గంగా హారతితో ఆధ్యాత్మిక శోభ

గోదావరిఖనిలో టీమ్ 505209 ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

వినాయకుడి సన్నిధిలో గంగా హారతి.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



గోదావరిఖని, ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోదావరిఖనిలోని జీఎం కాలనీలో బుధవారం రాత్రి కాశీ గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీమ్ 505209 యువత ఆధ్వర్యంలో రాత్రి 8 గంటలకు వినాయకుడి సన్నిధిలో ఈ కార్యక్రమం జరిగింది. కాశీ క్షేత్రంలో గంగానదికి నిర్వహించే హారతి విధానాన్ని అనుసరించి ప్రత్యేకంగా హారతి ఇవ్వడం భక్తులను ఆకట్టుకుంది. హారతి సమయంలో భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమానికి అర్చన-సంతోష్‌రావు అంబటి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాహిని షాపింగ్‌మాల్ వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొంతల రాజేష్, కార్పొరేటర్ నెలకంటి రాము తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు అభి ప్రభ, వైభవ్, బబ్లూ పటేల్, శశి, నీలపు పండు, పవన్, సాయి చిన్ని, ఈశ్వర్, శశాంక్ తదితరులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్‌రావు అంబటి మాట్లాడుతూ కాశీలో ప్రసిద్ధి చెందిన గంగా హారతి కార్యక్రమాన్ని రామగుండం ప్రాంతంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత వినోద కార్యక్రమాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలోనూ ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. టీమ్ 505209 సభ్యుల ఐక్యత, సమన్వయం, సృజనాత్మకతను అభినందించారు. గణపతి నవరాత్రుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించవచ్చని పలువురు పేర్కొన్నారు.

సంయమనం పాటించాలి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తావునివ్వకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని అన్ని వర్గాల మతపెద్దలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం ఆయన ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని వర్గాల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, నినాదాలు చేసినా లేదా సోషల్ మీడియాలో వివాదాస్పద, అసత్య సమాచారాన్ని ప్రచారం చేసినా వెంటనే స్పందించకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. డీజేలకు అనుమతులు లేవని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించడం పోలీస్ శాఖ ఒక్కదాని బాధ్యత కాదని, అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీలు, ప్రజలు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, బెల్లంపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఎస్ ఐలు మనోహర్, రాజేందర్, చంద్రశేఖర్, సంధ్యారాణి, శ్రీలత, మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్,ప్రభాతవార్త: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాల యాల గ్రామ పంచాయతీ లలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహశీ ల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాముడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్ర కుమార్ కే డి సి సి చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గట్ల సుధాకర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు అలాగే మండ లంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అధికారు లు జాతీయ జెండా ఎగరవేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్ర మంలో, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరులు చిరస్మరనీయులు...

అంతర్గాం, ప్రభాత వార్త : తెలంగాణ విమోచన కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరులు చిరస్మరనీయులని బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రం లో తెలంగాణ విమోచన దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ జెండా ను ఆవిష్కరణ చేసి అమరుల చిత్ర పటాలకు నివాళులు అర్పించిన అనంతరం సుభాష్ ఈ మేరకు మాట్లాడారు. తెలంగాణ చరిత్ర లో 1948 సెప్టెంబర్ 17 కు ఒక ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడి అమరులైన త్యాగదనుల పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు ఆవుల జైపాల్ యాదవ్, కొల్లూరి లక్ష్మణ్, మిడవెల్లి అంజనీ ప్రసాద్, తోటపల్లి సతీష్, ధర్మాజీ శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..





పరిశుభ్రతతో వ్యాధులకు దూరం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వృద్ధుల దివ్యాంగుల సంక్షేమ, ట్రాన్స్జెండర్ ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల పోస్టర్ ను కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శుభ్రతకు పెద్దపీట వేస్తూ, ప్లాస్టిక్ నిర్మూలన, చెత్త చెదారం తొలగింపునకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నా రు. పట్టణాలు, గ్రామాలు శుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, నగరపాలక కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డిఓ షర్మిల, డీఆర్డీఓ గీత, అధికారులు పాల్గొన్నారు.

టీజీఆర్టీసీ బస్టాండ్ లో ప్రజా పాలన వేడుకలు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: తెలంగాణా ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమములో జోనల్ విజిలెన్స్ అధికారి టి.భాను రావు, ఆపరేషన్స్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్.భూపతి రెడ్డి, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్, పర్సనల్ ఆఫీసర్ ఎం.సంపత్ కుమార్, సూపర్వైజర్ లు శ్రీధర్, కిరణ్, వేణుగోపాల్, గీతాకృష్ణ, బస్ స్టేషన్ మేనేజర్ జి.పి.సింగ్, జోనల్, రీజనల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.





సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలకు మళ్లీ వాయిదా

కార్మిక సంఘాల ఎన్నికలపై డీసీఎల్ఈకి వినతి

హైకోర్టులో సమయం కోరిన ప్రభుత్వం తరఫు న్యాయవాది

సెప్టెంబరు 28న తదుపరి విచారణ

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం రెండేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిశ్వ భూషణ్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. సింగరేణిలో 2023 డిసెంబరు 27న రహస్య బ్యాలెట్ ద్వారా కార్మిక సంఘాల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ఫలితాల ఆధారంగా గుర్తింపు సంఘం హోదా లేఖలు 2024 సెప్టెంబరు 9న జారీ అయ్యాయి. ఆ లెక్కన గుర్తింపు సంఘం రెండేళ్ల కాలపరిమితి సెప్టెంబరు 8, 2026తో పూర్తయిందని టీబీజీకేఎస్ పేర్కొంది.కాలపరిమితి ముగిసినందున కొత్త గుర్తింపు సంఘం ఎన్నికలకు తక్షణమే చర్యలు చేపట్టాలని డీసీఎల్ఈని కోరింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు సింగరేణిలోని అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను సమానంగా పరిగణించాలని, యాజమాన్యం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు అన్ని సంఘాల ప్రతినిధులను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేసింది.

హైకోర్టులోనూ విచారణ వాయిదా..

గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినందున ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు గురువారం మరోసారి విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ తరఫు న్యాయవాది హాజరై సమయం కోరడంతో విచారణను కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను సెప్టెంబరు 28న చేపట్టనున్నట్లు పేర్కొంది.

మోడల్ మండల సమాఖ్య ఏర్పాటుపై శిక్షణ



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో మోడల్ మండల సమాఖ్య ఏర్పాటుకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీఎం రవి, పీఎంఎఫ్ఎంఈ రాఘవేంద్ర, ఏపీఎం సంపత్, ఎస్ఆర్పీలు నాగేంద్ర, కాకతీయ హాజరై మోడల్ మండల సమాఖ్య ఏర్పా టుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. మోడల్ మండల సమాఖ్య ద్వారా గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతం, సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు ఈ కార్య క్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ పవన్ కుమార్, సీసీలు భవాని,విజయ, మల్లయ్య, సంఘం వివోలు పాల్గొన్నారు

పెద్దపల్లి జిల్లా పేరును నిలబెట్టాలి

పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్



పెద్దపల్లి, ప్రభాతవార్త: జోనల్ స్థాయి పోటీల ద్వారా విద్యార్థులు స్టేట్ స్థాయికి ఎదిగి పెద్దపల్లి జిల్లా పేరును నిలబెట్టాలని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అన్నారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జడ్పీహెచ్ ఎస్ అప్పన్నపేట పాఠశాలలో బాలికల జోనల్ స్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, డీవైఎస్ వో ఏ. సురేష్, అప్పన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఫ్యాక్స్ చైర్మన్ చింతపండు సంపత్, జిల్లా ఆడిట్ అధికారి ఎం. మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధర్మా రం, కాల్వ శ్రీరాంపూర్, కమాన్‌పూర్, పెద్దపల్లి నాలుగు మండలాల పాఠ శాలల విద్యార్థులు, ఆయా మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, అప్పన్నపేట పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ విగ్రహచర ప్రతిష్ఠ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని స్వర్ణకార, మనుమయ సంఘాల ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వీరభ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ భగవాన్ విగ్రహ చర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ పురోహితులు వంగళ మారుతి ఆచారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, విశ్వకర్మ ధ్వజారోహణం, బ్రహ్మ కలశ స్థాపన, మనుమయాది పంచమూర్తుల ఆరాధన, విశ్వకర్మ పూజ, హోమం నిర్వహించారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్ర సాద వితరణతో పాటు వినాయక, విశ్వకర్మ అన్నప్రసాద వితరణ కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగళ మహేష్, ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్, సహాయ



వెంకట్రావుపేటలో ఘనంగా అన్నదానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెంకట్రావుపేట గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనం గా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసా దాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గణేష్ మండలి నిర్వాహకులను అభినం దించారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్, గుడి కందుల అజయ్, మాసుల ప్రవీణ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షు డు మైలారపు రాంబాబు, గణేష్ మండలి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని అన్నారు. మెట్‌పల్లి పట్టణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..



తహసీల్దార్ కార్యాలయంలోనూ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్క రిం చుకుని తహసీల్దార్ ముక్తార్ పాష జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో....



పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పార్టీ అధ్యక్షుడు మొహ మ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జువ్వాడి భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యదర్శి కలికోట లక్ష్మణ్, మెట్‌పల్లి సిల్వర్ మర్చంట్, వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు తోగిటి రమేష్, బిజ్జారపు నవీన్, ప్రధాన కార్యదర్శులు కోటగిరి తిరుమల్, తిప్పర్తి వెంకటేష్, ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘునాథ్, గాలిపెల్లి నాగరాజు, కోశాధికారులు తునికి శ్రీనివాస్, ఇల్లేందుల ఉదయ్ పాల్గొన్నారు. అలాగే నాయకులు తునికి భూమయ్య, నాంపల్లి మారుతి, ఏళేశ్వరం వెంకట నర్సయ్య, దురిశెట్టి నటరాజ్, తిప్పవరం అశోక్‌తో పాటు స్వర్ణకార, కార్మిక, వ్యాపార సంఘాల సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించాలని బీజేపీ మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినో త్సవాన్ని పురస్కరించుకుని గురు వారం పాత బస్టాండ్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూదరి అరుణతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా నవీన్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు, జమీందారీ-జాగీర్దారీ దోపిడీ నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, కోయల్కార్ లింగేశ్వర్, ఐటీ సెల్ కన్వీనర్ పాస్కంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కోయల లక్ష్మణ్, లోలపు అనిల్, తల్లోజు భాస్కర్, తిరుసుల్ల అర్జున్, సంకు ప్రసాద్, అంబల్ల జగన్, రాంపల్లి రఘుపతి, కలాలి రాజిరెడ్డి, తోకల సత్యనారాయణ, బీజేపీఎం పట్టణ ప్రధాన కార్యదర్శి గుండవేని శేఖర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుబాయిలో మృతి చెందిన జగిత్యాల వాసి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావాలి

అర్వింద్‌కు వంజరి సంఘం అధ్యక్షుడు బొమ్మెల శంకర్ వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

దుబాయిలో మృతి చెందిన జగిత్యాల పట్టణానికి చెందిన ఆరే లింగం మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి సహకరించాలని కోరుతూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు బొమ్మెల శంకర్ గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. బొమ్మెల శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణానికి చెందిన ఆరే లింగం, తండ్రి గంగారం, ఉపాధి కోసం దుబాయ్ వెళ్లారు. అక్కడ ఓ విదేశీ సంస్థలో ఉద్యోగం చేస్తుండగా అనారోగ్యానికి గురయ్యారు. దుబాయ్ వెళ్లే ముందు కాలికి మెటల్ వస్తువు తగలడంతో గాయమైందని, కొంతకాలానికి గాయం తగ్గినప్పటికీ లోపల ఇన్ఫెక్షన్ ఏర్పడినట్లు తెలిపారు. కాలిలో ఇన్ఫెక్షన్ తీవ్రత పెరగడంతో వాపు తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తి పరిస్థితి విషమించిందన్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 1న ఆరే లింగం దుబాయ్‌లో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను బొమ్మెల శంకర్ కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ.. ఆరే లింగం మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మెట్‌పల్లి వార్త





గణనాథునికి ఘనంగా పాలాభిషేకం

మెట్ పల్లి టౌన్,ప్రభాత వార్త: గణపతి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా వై స్ ఎ సభ్యులు ఏర్పాటు చేసిన మంటపం లో అధ్యక్షులు పుధరి శ్యామ్ సుందర్ గౌడ్ ఆధ్వర్యం లో గురువారం వినాయకునికి గానంగా వివిధ రకాల పళ్ళ తో అభిషేకం నిర్వహించారు.పురోహితులు విదుమోళి శర్మ ఆధ్వ ర్యంలో పంచలోహ వినాయకునికి క్షీరాభిషేకం, పుష్పార్చన, పత్రి మరియు గరక తో పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పళ్ళ తో అభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ లవకుమార్ దంప తులు, చెట్లపెల్లి చక్రధర్ గౌడ్ దంపతులు, గుంటక రవి, గుంటక అర విన్, పుధరి నర్సగౌడ్, జోగా నరేష్, సురుకుట్ల శ్రీనివాస్,మ్యకల శ్రీధర్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు సెప్టెంబర్ 17న మండలంలోని సంస్థాన్ బండలింగాపూర్ గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించి,జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం ఆగస్టు 15,1947 సంవత్సరంలో రావడం జరిగింది,కాని మన హైదరాబాద్ సంస్థానం నిజాం రజాకార్ల పాలనలో బందీ కాబడి అరాచక పాలనలో ధన, మాన,ప్రాణాలను, కోల్పోవడం జరిగిందని పేర్కొన్నారు.నాటి నిజాం రజాకారుల అణచివేతను ఎదురొడ్డి పోరాడి ఎంతోమంది ప్రాణాలు కోల్పో వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పిప్పర గోపాల్,బూత్ అధ్యక్షులు పాశం గట్టయ్య,పెరమాల కిషన్, గుండెని భూమయ్య, చెక్కల శ్రీకాంత్, రాజ్ కుమార్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్, అశోక్, రాజేందర్ రెడ్డి,రమేష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మోహన్, దేవదాస్, శ్రీనివాస్ గౌడ్, నరేష్, గంగాధర్, శ్రీరామ్, నర్సయ్య, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

అడవుల నరికివేతపై ప్రశ్నిస్తే బెదిరింపులా?

జర్నలిస్టుల వెన్నంటి నిలిచిన రెండు గ్రామాలు

మల్లాపూర్,ప్రభాతవార్త: అధికార పార్టీ అండ చూసుకుని పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ, అడవుల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులపై దౌర్జన్యానికి దిగడం సరికాదని ఓబులాపూర్, ఓబులాపూర్ తండ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో వందలాది చెట్లను అక్రమంగా నరికించిన ఉదంతంపై గతంలోనే సర్పంచులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఈ విషయాన్ని పత్రికల్లో ప్రచురించినందుకు సదరు అధికార పార్టీ నాయకుడు జర్నలిస్టులకు ఫోన్ చేసి బెదిరించడం తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో, జర్నలిస్టుల భావప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ గురువారం రెండు గ్రామాల ప్రజలు, నాయకులు ఒకచోట చేరి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబులాపూర్ సర్పంచ్ మాధురి రాజారెడ్డి, తండా సర్పంచ్ క్రాంతి జవహర్, మాజీ సర్పంచ్ అలిశెట్టి రవి, అలాగే రెండు గ్రామాల ప్రముఖ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టులకు తమ మద్దతును పలికారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కోసం నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక సర్పంచ్ రాజు, ఎస్ ఐ ఉపేంద్రాచారి గురువారం పరిశీలించారు.గ్రామ శివారులో ఉన్న ఎర్ర కుంట్ల పరిసర ప్రాంతాలను పరిశీలించి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు .గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం క్రేన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిమజ్జన మార్గంలో వీధి దీపాల ఏర్పాటు,పరిసరాలను శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పార్టీ



నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

బీజేపీ మండల అధ్యక్షులు సొల్లక్రాంతి ఆధ్వర్యములో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొల్లక్రాంతి మాట్లాడుతూ రజాకార్ల పాలన నుండి విముక్తి కోసం1948 సెప్టెంబర్ 17 న సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా నిజాం మరియు రజాకార్ల రాక్షస పాలన నుండి తెలంగాణా ప్రాంతానికి విముక్తి లభించిందని కొనియాడారు.నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమనీ పేర్కొన్నారు.సెప్టెంబర్ 17 ను అధికారికంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమములో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,జిల్లా ఉపధ్యక్షులు మాల్లరపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్



మెరుగు అంజాగౌడ్,కారెడ్ల మల్లారెడ్డి,సేవా సంకల్ప అభియాన్ మండల కన్వీనర్ చిటీనేని శ్రీనివాస్ రావు, కో కన్వీనర్ దీటీ సత్యం, ఉపసర్పంచ్ కోల కృష్ణ,మండల ఉపాధ్య క్షులు చికోటీ మహేష్,వరి వెంకటేష్ ,పద్మ, హరి బాబు ,పప్పుల శ్రీకాంత్ ,వినయ్, ప్రశాంత్ చందు ,యాదగిరి,ప్రణవ్,సాయి,శ్యాం,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ గరిమా అగర్వాల్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:జిల్లాలో పారిశుద్ధం, తాగునీటి నాణ్యత పర్యవేక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ పురోగతిపై వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించి, స్వచ్ఛతా హీ సేవా2026 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ మిషన్ కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల వ్యక్తిగత మరుగుదొడ్లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. రద్దీ ప్రాంతాలైన బస్టాండ్లు, మార్కెట్లు, ఆలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద నిధులు వెచ్చించి కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణాలు చేపట్టాలని, మురుగునీటి నిర్వహణకు ఇంకుడు గుంతలు (సోక్ పిట్లు) నిర్మించాలని సూచించారు. సిరిసిల్ల, వేములవాడలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల పనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించి స్టీల్ బ్యాంకులు, బట్ట సంచుల వినియోగంపై చైతన్యం తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవాలో ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాల రూపురేఖలు మార్చాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ ద్వారా నీటి నాణ్యత పరీక్షలను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా వ్యవసాయాధికారి అష్జల్ బేగం, ఎస్‌బీఎం జిల్లా సమన్వయకర్త సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న ఆలయానికి రూ.౩౯౦ కోట్లు

జిల్లాలో శరవేగంగా అభివృద్ధి పనులు

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఎస్పీ మహేష్ బి. గితె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ భారతదేశంలో విలీనమై 78 ఏళ్ల పూర్తి చేసుకుని 79వ ఏటలోకి అడుగుపెడుతోందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ రోజును ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటోందని అన్నారు. వేములవాడ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీకి ఇప్పటివరకు రూ.390 కోట్లు మంజూరు కాగా రోడ్డు విస్తరణ పనులు రూ.47.86 కోట్లతో, ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం పనులు రూ.111.25 కోట్లతో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదనంగా రూ.99.40 కోట్లు మంజూరు చేయగా గుడి చెరువు బండ్ పార్క్, 40 అడుగుల శివుని విగ్రహం, బోటింగ్, నాంపల్లి గుట్టలో ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని వివరించారు. 1563 సంఘాలకు రూ.187 కోట్ల బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి ద్వారా రూ.20 కోట్లు. జిల్లాలో 1,13,375 మందికి నెలకు రూ.24.40 కోట్ల చేయూత పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. సిరిసిల్ల మరమగ్గాలకు 6.86 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్, తొలి విడతగా 4.70 కోట్ల మీటర్లు 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించామని 4963 మందికి రూ.12.40 కోట్ల పొదుపు పథకం, 5864 మందికి బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని 5,77,547 మందికి సన్న





బియ్యం పంపిణీ, 24,643 కొత్త రేషన్ కార్డులు, 500 రూపాయల గ్యాస్ కింద 1,04,058 కుటుంబాలకు 11.51 కోట్ల సబ్సిడీ, 1,27,884 మంది రైతులకు 149.32 కోట్ల రైతు భరోసా, 46,492 మందికి రూ.370.75 కోట్ల రుణమాఫీ తమ ప్రభుత్వం చేసిందని తెలిపారు. 7,088 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 3,797 పూర్తయ్యని మహాలక్ష్మి పథకం కింద 457 లక్షల జీరో టికెట్లు, గృహజ్యోతి కింద 28.79 లక్షల జీరో బిల్లులు. రుద్రంగి చెరువు, కాల్వల పనులు పురోగతిలో ఉన్నాయని . చందుర్తిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, రుద్రంగిలో రూ.45.15 కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నామని, విజయవంతానికి కృషి చేస్తున్న అధికారులు, మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ చక్రపాణి , పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ముస్తాబాద్ ప్రభాత వార్త:

విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు రుద్రోజు సాయి ఆధ్వర్యములో గూడెం గ్రామములో గురువారం విశ్వకర్మ ఐక్య సంఘం యొక్క జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్,విశ్వకర్మ ఐక్య సంఘం ఉపాధ్యక్షులు సద్గుణచారి,కార్యదర్శి నరసింహా చారి,క్యాసియర్ కొత్తపెల్లి శ్రీనివాస్ చారి,గ్రామ ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్,వార్డు సభ్యులు కస్తూరి అంజయ్య, శాడా శ్రీనివాస్,నవీన్ చారి,విశ్వకర్మ ఐక్య సంఘం సభ్యులు,గ్రామ పాలక వర్గం,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో బస్వాపూర్ ముందడుగు ఇంటింటికీ 4 చెత్త బుట్టలు పంపిణీ



.తంగళ్లపల్లి, ప్రభాత వార్త:

జిల్లాలోనే మొట్టమొ దటిసారిగా తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో ఇంటింటికీ నాలుగు చెత్త బుట్టల పంపిణీకి శ్రీకారం చుట్టారు.మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శేఖర్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమం చేపట్టారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ2026 విధానంలో భాగంగా ప్రతి ఇంటికీ నాలుగు డస్ట్ బిన్లను అందించనున్నట్లు అధికారులు తెలిపారు.ఇంటి వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి సిబ్బందికి అందించాలని,వేరు చేయడం ద్వారా పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని అవగాహన కల్పించారు.నిబంధనలు పాటించకపోతే జరిమానాలు,చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ వీరభద్రం,డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,ఎంపీడీఓ రమేష్ ఎంపీవో మిర్జా,ఉప సర్పంచ్ అనిల్,ప్రవీణ్,రాజు, ప్రశాంత్,భవాని,నవీన్,రమ్య,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లేని ఇళ్లకు ఇంటి నంబర్లు జిల్లెల పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్లపల్లి మండలం జిల్లెల గ్రామ పంచాయతీలో లేని నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించి పన్ను వసూలు చేసిన వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ ను సస్పెండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లెల శివారు సర్వే నెం.450లో ఎలాంటి నిర్మాణాలు లేకపోయినా 6158/1, 6158/2 ఇంటి నంబర్లకు పన్ను రశీదులు జారీ చేసి,ఆ రికార్డులతో సేల్ డీడ్ లు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.విచారణలో ఆ స్థలంలో ఎలాంటి ఇళ్లు లేవని,2024లో పన్ను రశీదులు జారీ అయినట్లు తేలింది.అప్పట్లో కార్యదర్శిగా ఉన్న రవీందర్ పాత్ర ఉన్నట్లు గుర్తించి,విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు.



జిల్లా పోలీసుల ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ను ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి, రాములు, ఎఒ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, లక్ష్మీ నారాయణ, రాజ్ కుమార్, శ్రీధర్, ఆర్.ఐ వేణు, ఎస్.ఐలు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన తల్లితోనే బలమైన సమాజం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్, రఘురాముల కోట గ్రామంలో ఖిపోషణ మాసంఖి పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, పోషకాహారమే ప్రతీ ఆరోగ్యకరమైన కుటుంబానికి అసలైన పునాది అని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందు తున్న పౌష్టికాహార సేవలను గర్భిణులు,బాలింతలు వినియోగించుకో వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి,గ్రామ పంచాయతీ ప్రతినిధులు,గ్రామ ప్రజలు,బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి గిరిజనుల పాలాభిషేకం

ఎస్టీ రిజర్వేషన్లు, తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే: నాయకులు

రాయికల్, ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గిరిజన నాయకులు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలో గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన విషయాలను వారు గుర్తుచేశారు.ఈ సందర్భంగా రాయికల్ మండలంలోని గిరిజన గ్రామాలు, తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కొనియాడారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కన్నాక మహేందర్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గం మల్లేష్, తురగ శ్రీధర్‌రెడ్డి, కొయ్యడి మైపాల్‌రెడ్డి, మొహమ్మద్ షాకీర్, గణేష్, భరత్, ముకుంద, మంగేలాల్, సంతోష్, సి. పెల్లి నరేష్, గాయ్ మల్లేష్, నందు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



క్రీడల్లో మెరిసిన తాటిపల్లి విద్యార్థులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: నేడు జరగబోయే జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలతో పాటు,ఈ నెల 23 నుండి నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ తాటిపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.గంగాధర్, గ్రామ సర్పంచ్ బొల్లిశెట్టి గంగారెడ్డి ప్రత్యేకం అభినందించారు.విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చాటి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్‌తో పాటు ఉపాధ్యాయులు అబ్దుల్ లతీఫ్, చంద్రశేఖర్,గంగారాం,సవిత,సునీత,శ్రీకాంత్, దేవి తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.





కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సృష్టికి మూలకర్త, దేవ శిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజగౌడ్‌లు భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భగవాన్ విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని, ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని అధికారులు తెలిపారు. ఇంజనీర్లు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాలని, పనుల్లో నైపుణ్యం, సామర్థం పెంపొందాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. సాంకేతిక రంగం, చేతివృత్తులు, పారిశ్రామిక అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తుచేసు కుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అందించిన బిఆర్ఎస్ పాలనను గుర్తు చేసుకున్న నాయకులు

బీర్ పూర్ ప్రభాత వార్త. కేసీఆర్ గారి నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచుతూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గుర్తు చేసుకుంటూ జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండలం, మంగేలా గోండు గూడెం గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు మరియు స్థానిక గిరిజను లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగేలా గోండు గూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, గిరిజన సోదరులు కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, కొలు ముల రమణ, గుడిసె జితేందర్ యాదవ్, మసత్తి రమేష్, చెరుపురి సుభాష్ ముక్క శంకర్, బల్మూరి లక్ష్మణరావు, ఏనుగు మల్లారెడ్డి, రీక్కల ప్రభాకర్, లక్ష్మీనారాయణ, మొండయ్య,జాడి నాగేష్, తిరుపతి, మరియు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ కార్యకర్తలు, గోండుగూడెం స్థానిక గిరిజనులు పాల్గొని కేసీఆర్ సేవలను కొనియాడారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా అనంతారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ రహిత గ్రామాభివృద్ధే లక్ష్యంగా గురువారం సర్పంచ్ బత్తిని రవీణ మహేష్ తన వేతనంతో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ యువత,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 5,000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి అనంతారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.



జగిత్యాల వార్త





ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు..

బిజెపి మండల అధ్యక్షులు ఆడేపు నరసయ్య.

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీర్పూర్ మండల బిజెపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు ఆడేపు నరసయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిం ది. తెలంగాణ విమోచన దినోత్స వాన్ని పురస్కరించుకుని తుంగూరు గ్రామం లోని బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ జెండాను బిజెపి నాయకులు ఆవిష్క రించారు. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరిం చుకొని ప్రజలందరికీ మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ప్రజలు కలలుగన్న స్వరాజ్యం నిర్మిస్తున్న ప్రధాని ఆయురారోగ్యాలతో ఉండాలని ఉత్సా హంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్, కార్యదర్శి రవి, సీని యర్ బిజెపి నాయకులు ఆడేపు రమేష్, మామిడిపల్లి లింగన్న, సామర్ల గంగాధర్, అజ్మీర రాజేందర్, ఉయ్యాల స్వామి, కొండ మల్లేష్, వద్దిపర్తి మధు కుమార్ ఆచార్యులుతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్ అధ్యక్షుడిగా మెరుగు విష్ణేశ్

బీర్‌పూర్, ప్రభాతవార్త: తెలంగా ణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టి.ఎస్.సీ. పీ.ఎస్. ఈయు) బీర్‌పూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్ను కున్నారు. ఎన్నికల పరిశీలకులు చుక్క కిరణ్‌కుమార్, సందుపట్ల రమేశ్ సమక్షం లో ఎన్నికల ప్రక్రియ జరిగింది. మండల



గౌరవ అధ్యక్షుడిగా తాండ్ర సుధాకర్, అధ్యక్షుడిగా మెరుగు విష్ణేశ్, ప్రధాన కార్యదర్శిగా మర్సకోల ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా ఎం. శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా బి. రాణి ఎన్నికయ్యారు. అసోసి యేట్ అధ్యక్షులుగా ఎం. సతీష్, సిహెచ్. అశోక్, ఉపాధ్యక్షులుగా కాయి తి ఇమాన్యు యల్, కె. మల్లికార్జున్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరుగు విష్ణేశ్, ప్రధాన కార్యదర్శి మర్సకోల ప్రవీణ్‌కు మార్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త: రాయి కల్ మండల, పట్టణ స్వర్ణ కార సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకల ను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి తహసీల్దార్ నాగార్జు న చారి హాజరై విశ్వకర్మ



భగవానుడికి, వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. విశ్వకర్మ భగవానుడి కృపతో స్వర్ణకార కుటుంబాలన్నీ సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాయికల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మూగల సంజీవ్ చారి, ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పోలాచారి, ఉపాధ్యక్షుడు బ్రహ్మచారి, పట్టణ సంఘం అధ్యక్షుడు దురిశెట్టి రంగయ్య, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి బెజ్జంకి పవన్, తుమ్మనపల్లి కృష్ణ, దురిశెట్టి ప్రశాంత్, తొగిటి రమేష్, వట్టిమల్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, రెండు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రుమటాయిడ్ ఆర్థరైటిస్‌పై అప్రమత్తత అవసరం



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ డాక్టర్ వి. రాజేంద్ర వర ప్రసాద్ సూచించారు. గురువారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రుమటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రుమటిక్ వ్యాధుల్లో 100కు పైగా రకాలు ఉన్నాయని, ఇవి ప్రధానంగా కీళ్లను ప్రభావితం చేయడంతో పాటు శరీరంలోని ఇతర భాగాలు, ముఖ్యమైన అవయవాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు యువత, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. సాధారణంగా చేతుల్లోని చిన్న కీళ్లలో నొప్పి, వాపు, ఉదయం వేళ బిగుసుకుపోవడం వంటి లక్షణాలతో వ్యాధి ప్రారంభమవుతుందని వివరించారు. వ్యాధి ప్రారంభమైన తొలి మూడు నుంచి ఆరు నెలలు చికిత్సకు అత్యంత కీలకమైన కాలమని, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక వైద్య విధానాలతో ఎంతోమంది రోగులు వ్యాధిని నియంత్రించుకుంటూ సాధారణ జీవితం గడుపుతున్నారని తెలిపారు. రుమటిక్ వ్యాధులతో బాధపడేవారు పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌తో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, ప్రాసెస్ చేసిన ఆహారం, డీప్‌ఫ్రైడ్ ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో తగిన చికిత్స తీసుకోవడం ద్వారా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను సమర్థవంతంగా నిర్వహించవచ్చని డాక్టర్ రాజేంద్ర వర ప్రసాద్ తెలిపారు. తద్వారా కీళ్లకు శాశ్వత నష్టం కలగకుండా, వ్యాధి తీవ్రతరం కాకుండా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.సమావేశంలో సీనియర్ మేనేజర్ సుదీర్ రెడ్డి,రాజు పొన్నాల, తదితరులు పాల్గొన్నారు.



పోరండ్లలో పోషణ అభియాన్ కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోధ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడారు. పోషణ అభియాన్ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం ఓదెలు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు అనంతలక్ష్మీ, రాజేశ్వరి, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.



మా ఇంట్లో భగవద్గీత ఉంది.. మీ ఇంట్లో ఉందా?"

కారుపై విశేష సందేశంతో ఆకట్టుకుంటున్న వాహనదారుడు!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : రహదారిపై వెళ్తున్న ఆ కారును చూసి ప్రతి ఒక్కరూ ఒక్కక్షణం ఆగి ఆలోచిస్తున్నారు!"మా ఇంట్లో భగవద్గీత ఉంది.. మీ ఇంట్లో ఉందా?" అంటూ ఓ వాహనదారుడు తన కారు వెనుక భాగంలో ఏర్పాటు చేసిన సందేశం ఇప్పుడు కరీంనగర్‌లో అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షిస్తోంది. సనాతన ధర్మ గొప్పదనాన్ని, భగవద్గీతలోని జీవిత సత్యాలను ప్రతి ఒక్కరికీ గుర్తుచేయాలనే సంకల్పంతో సదరు వాహనదారుడు ఈ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టాడు. కేవలం పుస్తకంగా మాత్రమే కాకుండా, ప్రతి ఇంటా భగవద్గీత ఉండాలని, అందులోని దివ్య సందేశాలను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలనే సందేశాన్ని ఆయన చాటుతున్నాడు. రోడ్డుపై వెళ్లే వాహనదారులు, బాటసారులు ఈ వినూత్న సందేశాన్ని ఆసక్తిగా గమనించడమే కాకుండా, ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు ఒక సామాన్య వాహనదారుడు చేపట్టిన ఈ ఆలోచన ఇప్పుడు కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది!

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు..

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అల్గునూర్ చౌరస్తా లో కేక్ కట్ చేసి నాయకులు ప్రధానికి జన్మది న శుభాకాంక్షలు తెలిపారు. మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని నాయకులు ప్రశంసించారు. ఈ వేడుకలలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, 8వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ తోర్తి సంతోష్, కన్వీనర్ వేల్పుల నరేష్, బుర్ర నరేష్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్, బుర్ర మహేందర్, ఉప్పు శేఖర్, కర్లే వినయ్, లింగమూర్తి, దాసం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.





గణేష్ మండపాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి: సీపీ గౌష్ ఆలం


కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.చొప్పదండి, రామడుగు ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాలు, రానున్న నిమజ్జన ప్రదేశాలను సీపీ గౌష్ ఆలం మున్సిపల్, అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండపాల వద్ద ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాలు, పరిసరాలను కవర్ చేసేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సీపీ ఆదేశించారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లకు అవకాశం లేకుండా నాణ్యమైన వైరింగ్‌నే ఉపయోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ఇసుక, నీటి బకెట్లు, ఫైర్ ఎక్టింగ్విషర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రస్తుత వర్షాల నేపథ్యంలో మండపాల్లోకి నీరు చేరకుండా వాటర్‌ప్రూఫ్ షెడ్లు, విద్యుత్ తీగలకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.నిమజ్జన ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా బారికేడ్లు, తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్, ఎస్సైలు నరేష్ రెడ్డి, రాజులతో పాటు మున్సిపల్, ఫైర్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని మానకొండూర్ బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని పల్లె మీది చౌరస్తాలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిజెపి మండల నేతలు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సుదీర్ఘకాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అప్పని తిరుపతి మియాపురం లక్ష్మణ చారి, మండల ప్రధాన కార్యదర్శిలు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్, నాయకులు సొన్నకుల శ్రీనివాస్, ముద్దసాని రాజిరెడ్డి, ఆరేపల్లి సునంద్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త





రోగులకు పండ్ల పంపిణీ చేసిన లయన్స్ క్లబ్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం చెల్మడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో క్యాన్సర్ రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులకు ఆత్మీయత, ధైర్యం, మానవతా సహకారాన్ని అందించారు. రోగుల సేవలో నిరంతరం కృషి చేస్తున్న వైద్యులు డా.ఎజిలరసి రవీంద్రన్, డా.పెద్ది రజిత, డా.ప్రశాంత్ కుమార్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ పటేల్, సింగమరాజు, బట్టు వినోద్ పటేల్, మెతుకు కృష్ణ చైతన్య, ఐత సూరజ్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ భవన్ స్థల పరిశీలన చేసిన మంత్రి అడ్లూరి..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ కు కేటాయించిన స్థలాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తోపాటు అధికారులతో కలిసి పరిశీలించారు.గురువారం భగత్ నగర్ లోని సర్వే నెంబర్ 1104/22 లో గల స్థలంలో అన్ని వసతులతో అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ స్థాయిలో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఏకరూపదుస్తుల పంపిణి చేసిన సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త : మండలంలోని రేణికుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ పెంచేందుకు ఏకరూప దుస్తులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు గ్రామ పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ కనపర్తి చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



హుజురాబాద్ డివిజన్‌లో.. ఘనంగా ప్రజాపాలన దినోత్సవాలు..

ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. అర్హులకు అందించడమే ధ్యేయంగా పాలన.. నేతలు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అట్టడుగు వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా అమోదయోగ్యం పొందుతూ రాష్ట్రంలో ప్రజాపాలన గ్రామాగ్రామాన కొనసాగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వ అధేశాలతో గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో ప్రజాపాలన దినోత్సవాలు జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్‌కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేసారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు వ్యయ ప్రయాసాలకు ఓర్చి దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ఆ పథకాలు గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అర్హులైన సబ్బండ వర్గాల ప్రజలకు అందించడమే ధ్యేయంగా మనమంత నిబద్దతతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల



పరిధిలోని 60 వార్డులలో ప్రజాసంక్షేమానికి పారిశుద్యానికి అనేక విధాల చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్‌లు సుహాసిని, దిలీప్‌లు పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ వైద్యశాలతో పాటు చెల్పూర్, జమ్మికుంట, వావిలాల, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది జాతీయ పతాకాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌లు గుట్టల మల్లికార్జునస్వామి, కిషన్, మేనేజర్‌లు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, మున్సిపాలిటీల కౌన్సిలర్లు, సిబ్బంది, మార్కెట్ డైరెక్టర్లు, హామాలీ కార్మికులు, ఆడ్తిదారులు, ఖరదీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎక్కడ చూసిన గురువారం హుజురాబాద్ డివిజన్ పరిధిలో పండుగ వాతవారణం కనిపించింది.

శాంతి భద్రతలు సల్లంగా కాపాడు సామీ.. వినాయకా..

పోలీస్ స్టేషన్‌లో ఘనంగా పూజలు అందుకుంటున్న గణనాథుడు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేవి నవరాత్రి ఉత్సవాలు గత ఐదు రోజులుగా గ్రామాగ్రామాన ఘనంగా గల్లీ గల్లీలో పూజలు అందుకుంటున్న గణనాథుడు గతంలో కంటే ఈసారి గల్లీలో ఒకటి, రెండు చోట్ల గత 20ఏండ్లుగా పెడుతుండగా, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో ఈసారి గల్లీలలో గణనాథుల సంఖ్య మూడు నుండి నాలుగుకు పెరిగిపోయింది. దీనితో నవరాత్రుల పూజల కోసం చందాలు ఇచ్చేవారు కొంత మేరకు ఇబ్బందులకు గురవుతున్నారు. వినాయక చవితి పర్వదినాన సోమవారం నాడు హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో రెండు గంటల పాటు వాన దంచికొట్టడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో రైతుల కళ్లల్లో ఆనందం తాండవిస్తున్నది. చాలా మేరకు చెరువులు, కుంటలు, కాలువల్లోకి గణనాథులను నిమజ్జనం చేసే అన్ని నీరు వచ్చేసింది. ఇది ఇలా ఉండగా, జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి ప్రత్యేకంగా గణనాథున్ని అత్యంత భక్తిశ్రద్దలతో వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్ రామకృష్ణగౌడ్, ఇద్దరు సబ్ ఇన్స్ పెక్టర్‌లు, స్టేషన్ సిబ్బంది ఘనంగా వినాయకున్ని ప్రతిష్టించి, ఉదయం, సాయంత్రం నిత్య పూజలు జరుపుతున్నారు. గురువారం వినాయకుని పూజలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణగౌడ్ సతీసమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగవంతున్ని ప్రార్థిస్తూ రాష్ట్రంలో, జిల్లాలో ముఖ్యంగా జమ్మికుంట మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో సోదరభావంతో ఒకరి పండుగలను మరోకరు, ఒకరి పర్వది



నాలను మరోకరు.. ఒకరినొకరు ఎదుటివారి మనోభావాలను గౌరవి స్తూ అన్ని మతాలు, అన్ని కులాల వారు సుహృద్భవ వాతావారణంలో కలిసి కట్టుగా ప్రజలు అధ్యాత్మిక చింతనతో ముందుకు సాగినప్పుడు మంచి ఆలోచనలు.. మంచి నడవడి వారిలో వికసిస్తుందని ఈ నవరాత్రి పర్వదినాలు అందరూ జరుపుకోవాలని గణనాథున్ని కోరుకున్నట్లు సిఐ రామకృష్ణగౌడ్ ప్రభాతవార్తకు కెమెరాకు చిక్కిన అనంతరం వెల్లడించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లకుండా.. వినాయక మంటపం వద్దకు వెళ్లి.. ఆ గణనాథా.. మమ్మల్ని కొట్టకుండా.. తిట్టకుండా ఈ కేసుల నుండి బయట పడేటట్టు సల్లంగా సూడు స్వామి వినాయకా.. అంటూ ఆ తదుపరి స్టేషన్‌న కార్యాలయంలోకి వెళ్లడం కోసమెరపు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ తెలంగాణ చరిత్రలో మైలురాయిగా నిలిచిన సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు కమలాపూర్ మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది భారత సమాఖ్యలో విలీనమైన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాబు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేష్, పోలీస్ స్టేషన్ లో సీఐ నవీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని, వేలాది మంది త్యాగాల ఫలితంగా నిజాం బానిస పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గూడూరులో ఘనంగా శ్రమదాన కార్యక్రమం

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న రెడ్డి సమక్షంలో శ్రమదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో, హెల్త్ సెంటర్ వద్ద పాలకవర్గం, వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అదేవిధంగా హెల్త్ సెంటర్ పరిసరాల్లో ఎక్కువగా చెత్త ఉండటంతో చీపుర్లతో ఊడ్చి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ.. "గ్రామ పరిశుభ్రతే మనందరి బాధ్యత. పాఠశాల, ఆసుపత్రి వంటి ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను అలవర్చుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాక మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, బయగాని సుమంత్, పాక రాజు, నద్దునూరి శివ, కుమ్మరి ప్రసాద్, బండి సుజాత నవీన్, బండి నాగరాజు, గాజుల మోనిక కుమారస్వామి, కన్నూరి శృతి వేణు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



విఘ్నేశ్వరుని దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; విగ్నేశ్వరుని దీవెనలతో జమ్మికుంట పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ విగ్నేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో జమ్మికుంట పట్టణ ప్రజలకు సకల విజ్ఞములు తొలగి పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా పట్టణ ప్రజలపై ఉండాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ కార్మిక సోదర సోదరీమణులతో కలిసి వారికి తనే స్వయంగా వడ్డించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు,మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,వేదపండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్ధి శర్మ,దుర్గా అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు సతీమణి ముద్ర బోయిన తిరుమల జ్ఞాపకార్థం శ్రీ సాయి ఆశ్రమంలోని దివ్యాంగ విద్యార్థులందరికీ ఒక పూట భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా ముద్రబోయిన రాములు మాట్లాడుతూ పిల్లలందరికీ నా సతీమణి జ్ఞాపకార్థం ఆమె పేరుమీద దివ్యాంగ విద్యార్థులకు భోజన వితరణ చేయడం నాకు చాలా తృప్తిగా ఉందని తెలిపారు. మునుముందు ఈ ఆశ్రమానికి నా భార్య ముద్రపోయిన తిరుమల పేరు మీద రూ1,20,000 విలువ గల ఒక కార్యక్రమం చేయటానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు సూత్రపు బుచ్చి రాములు దంపతులు,కోరే రమేష్, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట చౌరస్తాలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, జిల్లా నాయకులు కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్ రావ్, రావుల విజయ్ బాబు, చింతల ఐలయ్య, ఉప్పు దుర్గయ్య, తాళ్ల పాపిరెడ్డి, ఆసాల సుధాకర్, ఏనుగు సురేందర్ రెడ్డి, మురహరి గోపాల్, గడ్డి మహేష్, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, కోడం నవీన్, తిప్పరబోయిన సమ్మయ్య, కోడం భరత్‌లతో పాటు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో
విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకం

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
ఘనంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, ప్రాచీన కాలం నుంచి తమ నైపు ణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అంది స్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుక లను అధికారికంగా నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మను దైవస్వ రూపం



గా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను జరుపుకుంటున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని, వారి నైపు ణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహద పడతాయని తెలిపారు. విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి, విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజలకు పారదర్శకమైన, జవాబు దారీతనంతో కూడిన పాలన అందించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ప్రజలకు పారదర్శకమైన, జవాబుదా రీతనంతో కూడిన పాలన అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి బావు సింగ్ సూచించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం పెద్దపల్లి మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకా లు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, ఏపీఓ రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటేష్, సుజాత, దివ్య, శ్రీరామ్తో పాటు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని గ్రామ సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు కోరారు. పెద్దపల్లి మండ లంలోని పెద్దకల్వల గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించు కుని గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో చెత్త సేకరణ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్లను ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వీధిలో చెత్తను క్రమం తప్పకుండా సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల నుంచి చెత్తను సిబ్బందికి అందజేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని 272వ బూత్ పరిధిలో ప్రజల కు పండ్ల పంపిణీ కార్యక్ర మం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు, వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,నరసయ్య,కొక్కుల భద్రయ్య, గూడూరి నరేష్,కనక శేఖర్,దాడి చిన్న మల్లయ్య, సురేష్,ఆషాడం వెంకటేష్,వులి రాజు,సందనవేణి శరత్,అంజయ్య,నరేందర్, సంపత్ పాల్గొన్నారు



ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఓదెల మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వనజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి జాతీయ జెండాను నెరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే మండలంలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో, పనులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ వై రమేష్, ఏపీఎం సంపత్, ఏవో భాస్కర్, ఏపీఓ మమత డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్స్ దుర్గేష్, ఆర్ఐలు గౌతమ్ చంద్రమౌళి జూనియర్ అసిస్టెంట్స్ సాయి, శివ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మండల ప్రత్యేకాధికారిగా వి మల్లేష్



ఓదెల ,ప్రభాతవార్త: ఓదెల మండల ప్రత్యేకాధికారిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ డీఆర్డీవో వి. మల్లేష్ గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి మల్లేశం ను ఎంపీడీవో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఓదెల గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ గ్రామ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్ తో పాటు ఇతర కార్యదర్శులు ఘనంగా సన్మానించినారు

ఓదెలలో తెలంగాణ విమోచన దినోత్సవం



ఓదెల, ప్రభాతవార్త: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఓదెల మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకా న్ని ఆవిష్కరించారు ఈ సందర్భం గా పలువురు నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో మరువలేని రోజని పేర్కొన్నారు. నిజాం, రజాకారుల పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించి భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తీర్థాల కుమార్, కో కన్వీనర్లు రామినేని రాజేంద్రప్రసాద్ సాతల్ల కుమార్ బీజేపీ నాయకులు వార్డు సభ్యులు రాచర్ల అశోక్, మెరుగు సారంగం దాత రాకేష్ వంగరి చందు ఏంబాడి కుమార్ ఎంబాడి రాజు సతీష్ సాయి శ్రీకాంత్ పవన్ అర్జున్ పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



వినాయకుడి పూజలో రవీందర్ దంపతులు

కళ్యాణ్‌నగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
బస్తీవాసులతో మమేకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాంచ్ మేనేజర్.. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు
పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, స్థానికులు

గోదావరిఖని, ప్రభాతవార్త: పట్టణం లోని కళ్యాణ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వార్త ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాంచ్ మేనేజర్ గడ్డం రవీందర్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వినాయకుడి విగ్రహం వద్ద దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో కొద్దిసేపు పూజలో కూర్చున్నారు. అనంతరం ఉత్సవానికి హాజరైన బస్తీవాసులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కళ్యాణ్ నగర్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు అధికంగా హాజరై గణనాథుడికి పూజలు నిర్వహించారు. రవీందర్ దంపతులు స్థానికులతో కలిసి పూజలో పాల్గొనడంతో ఉత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన రవీందర్ భక్తులతో మమే ఏకమై పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలందరూ సుఖసం తోషా లతో ఉండాలని, కళ్యాణ్‌నగర్‌లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఈ సందర్భంగా భక్తులు ఆకాంక్షించారు. పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తుల కు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన డంతో పండుగ వాతావరణం నెలకొంది.



మోదీ జన్మదిన వేడుకల్లో బీజేపీ శ్రేణులు

వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాత వార్త: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం 8వ కాలనీ, 16వ డివిజన్‌లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వినాయకుడికి పూజలు చేశారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 8వ కాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, సీనియర్ నాయకులు లింగం నాయక్, దూడపాక కుమార్, యువమోర్చా మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్‌కుమార్, అఖిల్‌గౌడ్, రామంచ శ్రావణ్, కాశెట్టి వెంకన్న, దామసాని సూర్యప్రకాశ్, శివ, రోహిత్, చిరంజీవి, మాసబత్తుల రవీందర్, తోట మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రూ.1,000 కోట్ల అభివృద్ధిపై శ్వేతపత్రం ఇవ్వాలి



గోదావరిఖని,ప్రభాత వార్త: పట్టణంలో రూ.1,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతు న్నామని చెబుతున్న నేపథ్యంలో నిధులు, పనుల వివరాల తో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు డిమాండ్ చేశారు. నగరంలోని పలు ప్రాంతా ల్లో వీధిదీపాలు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. అధికార పార్టీ కార్పొరేటర్లు కూడా సమస్యలపై నిరస నలు చేపడుతున్నారని తెలిపారు. ప్రచారానికి కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్య పాలన

ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు.. పారదర్శక పాలనకు పెద్దపీట
ప్రజా పాలన దినోత్సవంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన కొనసాగడానికి ఎందరో అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి అని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం అన్నారు. సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల ఫలితంగా ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తోందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది.అనంతరం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల్లో సింగిల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, మున్సిపాల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్, సర్పంచులు కర్రె ప్రేమలత శ్రీనివాస్, చొక్కుల్ల తిరుపతి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు మునిగాల చందు, ముద్దసాని రంగన్న, నేరుమట్ల మల్లేశం, ఈర్ల స్వామి, పేరుమండ్ల రవీందర్, మావురపు రాములు, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, గన్ను సంతోష్ రెడ్డి, గ్యాజంగి రాములు, గడమళ్ళ గంగారాం, సత్తు శ్రీనివాస్, నూనె చందు, మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కళ్యాణపు శ్రీనివాస్, మచ్చ రమేష్, మహేష్ ను మల్లేశం, జక్కుల అనిల్ కుమార్, మారం శ్రీనివాస్, ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిపి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపల్ పరిధిలోని గణనాధుల విగ్రహాలను నవరాత్రుల అనంతరం ఊరేగింపులను నిర్వహించే క్రమంలో ఎలాంటి డీజే సౌండ్లను వాడకూడదని, ఇలాంటి వాటికి అనుమతులు ఉండవని, కేవలం పరిమిత స్పీకర్లతో అవి కూడా అనుమతులతో కొనసాగించాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం కోరారు. ఈ మేరకు గురువారం చొప్పదండి పట్టణంలోని గణనాధుల ప్రతిమల నిమజ్జన జరిపే ప్రాంతాలను సిపి గౌస్ ఆలం పరిశీలించారు. సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంతంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ప్రాంతాన్ని పరిశీలిస్తూ వాహనాల పార్కింగ్, క్రేన్ ఏర్పాట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించే ప్రాంతమును, ఫైర్ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ నీరు రానిపక్షంలో రెండవ ప్రాధాన్యత నిమజ్జనం జరిపే శనిగకుంటను సిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయ్ కుమార్, సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొత్త సుమలత గంగారెడ్డి, చిల్ల అర్చన శ్రావణకుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 కు ఎంతో ప్రాధాన్యం
మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్



చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కు ఎంతో ప్రాధాన్యత ఉందని చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తుందని, ఇది ఎంతో శుభ పరిణామం అని సరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, గుర్రం సుజీత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగాల చందు తో పాటు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలి : సిపి గౌస్ ఆలం



రామడుగు, ప్రభాతవార్త :రామడుగు మండల కేంద్రంలోని నెంబర్ వన్ యూత్ విద్యా నగర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం తో యూపీ కి చెందిన సంఘటిత దాస్ మహారాజ్ స్వామీజీ విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రాధాకృష్ణారెడ్డిరిటైర్డ్ ఆర్డీవో మహేశ్వర్ తో పాటు పలువురిని గ్రామ సర్పంచ్ మొయిజ్ , ఉపసర్పంచ్ పెందోటా రాజు యూత్ సభ్యులు ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కొబ్బరికాయలు కొట్టి ఘనంగా పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని యువతకు మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ద్యావ అనంతరెడ్డి రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ సీఐ ప్రదీప్ కుమార్ చొప్పదండి రామడుగు ఎస్ఐలు నరేష్ రెడ్డి రాజు మండపాల నిర్వాహకులు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

గంగాధర,ప్రభాతవార్త: గంగాధర మండలంలోని ఆయా గ్రామాలలో విశ్వబ్రా హ్మణులు గురువారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధురానగర్, ఉప్పర మల్యాల, గట్టు బూత్కూర్ గ్రామాలలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వ బ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి ఫలా పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసం తోషాల తో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జయంతి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనం తరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



చొప్పదండి వార్త



మల్యాలలో అల్ఫోర్స్ వినాయకుని ప్రత్యేక పూజలు
పాల్గొన్న విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల అల్ఫోర్స్ విద్యాసంస్థ నూతన భవనం లో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద గురువారం అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి ,నరేందర్ రెడ్డి పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా, చైర్మన్ నరేందర్ రెడ్డి శ్రీ గణనాధునికి పుష్పార్చన, ప్రత్యేక పూజలను ఘనంగా జరిపారు, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థ లు, సిబ్బంది పాల్గొన్నారు,

మద్దుట్లలో జలసిరి పనుల పరిశీలన



మల్యాల, ప్రభాతవార్త: ఎల్నినో ప్రభావంతో నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టగా, ఇందులో భాగం గా రైతులు తమ వ్యవ సాయ భూములలో నీటి కుంటల నిర్మాణ పనులను బి బి జి రామ్ జి ఉపాధి కూలీ లఆధ్వర్యంలో కుంటల నిర్మాణ పనులను చురుకుగా చేపడుతున్నారు, ఈ సందర్భంగా గురువారం మద్దుట్ల లో నిర్వహిస్తున్న నీటి కుంట తవ్వకం పనులను మండల ఉపాధి హామీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు, ఎల్ ని నో వల్ల రైతులకు ప్రత్యామ్నాయంగా ఫామ్ పాండ్ ఏర్పాటుతో హార్టికల్చర్, ఫిషరీస్ రంగాల ద్వారా ఉపాధి పొందవచ్చునని, మండలంలో ఇప్పటివరకు 30 కి పైగానే ఫామ్ పాండ్ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు, కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ పాల్గొన్నారు,

మహిళ అదృశ్యం....

రామడుగు, ప్రభాతవార్త రామడుగు మండలం లోని దత్తోజిపేట గ్రామానికి చెందిన తోట్ల మమత వయస్సు 30 సంవత్సరాలు, అనే మహిళ బుధవారం మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో, ఆమె భర్త తోట్ల నరేష్ శ్రీ మల్లయ్య, రామడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె. రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగల ముఠా అరెస్ట్
9 కేసుల్లో 10 ట్రాన్స్ ఫార్మర్లలో వైర్లు చోరీ
39 కిలోల కాపర్ వైర్, ఆటో, మొబైల్ స్వాధీనం

మల్యాల, ప్రభాతవార్త: వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని కాపర్ వైర్లు చోరీ చేస్తున్న ముఠాను మల్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. మల్యాల, వెల్గటూర్, ధర్మపురి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లో మొత్తం 9 చోరీలకు పాల్పడి 10 ట్రాన్స్ ఫార్మర్లలోని కాపర్ వైర్లను అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. మల్యాల సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివార్లలో, వ్యవసాయ పొలాల వద్ద ఎవరూ లేని ప్రాంతాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను నిందితులు రాత్రివేళల్లో లక్ష్యంగా చేసుకునేవారు. ప్రత్యేక పరికరాలతో ట్రాన్స్ ఫార్మర్లను తెరిచి కాపర్ వైర్లను తొలగించి ఆటోలో తరలించేవారు. అనంతరం వైర్లను ముద్దలుగా మార్చి విక్రయించి వచ్చిన డబ్బును పంచుకునేవారని తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన మల్యాలకు చెందిన తపాలా బాబు పరారీలో ఉండగా.. మంచిర్యాలకు చెందిన కోట శ్రీను అలియాస్ గండికోట శీను, పల్లపు సురేష్, సూర సురేష్‌లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి ప్యాసింజర్ ఆటో, మొబైల్ ఫోన్, 39 కిలోల కాపర్ వైర్, ట్రాన్స్ ఫార్మర్లు తెరిచేందుకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న బాబు కోసం గాలింపు కొనసాగుతున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సందీప్‌కుమార్, కానిస్టేబుళ్లు రాజేందర్, ఆంజనేయులు, విక్రాంత్‌తో, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

భీమన్న సేవలో ఆస్కార్ విజేత చంద్రబోస్..

వేములవాడ ప్రభాతవార్త.. ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనకండ్ల సుభాష్ చంద్రబోస్ కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇటీవల వివాహమైన తన కుమారుడు, కోడలితో కలిసి వచ్చిన ఆయన దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. అభిషేకం, నిత్య కల్యాణం తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు.అనంతరం వేద పండితులు, అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో రమాదేవి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి తమ ఇంటి ఇలవేల్పు, కులదైవమని తెలిపారు. చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి రాజన్నను దర్శించుకున్నానని, కుమారుడి వివాహం అనంతరం కుటుంబంతో కలిసి ఆనవాయితీ ప్రకారం స్వామివారి దర్శనానికి రావడం



ఆనందంగా ఉందన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.సినీ రంగంలో తన ప్రస్థానానికి 31 ఏళ్లు పూర్తయ్యాయని, ఇప్పటివరకు సుమారు 890 సినిమాలకు 3,800కుపైగా పాటలు రాశానని చెప్పారు. వేములవాడ రాజన్న చరిత్ర, క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించేలా త్వరలో ప్రత్యేక భక్తి గీతాన్ని రచిస్తానని చంద్రబోస్ తెలిపారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి

చందుర్తి: ప్రభాతవార్త : ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో గురు వారం జిల్లాస్థాయిలో. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యా యులపైనే ఉందన్నారు. జిల్లా స్థాయి. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా య అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్. స్థానిక సర్పంచ్ పులి సత్యం. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం. ఎంపీడీవో రాద. మండల విద్యాధికారి వినయ్ కుమార్. ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎడ్ల కిషన్ ఆయా గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ భీమేశ్వర సదన్ వద్ద గల ఆలయ పరిపాలనా కార్యాలయంపై ఈవో రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అర్చకులు, వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎస్పీఎఫ్ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్, ఈఈ రాజేష్, ఆలయ అధికారులు, ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రకు పటిష్ట భద్రత



డయల్112 కాల్స్ పై తక్షణమే స్పందించాలి: ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు.డయల్112కు వచ్చే కాల్స్‌పై పోలీసులు తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించాలని సూచించారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచడంతో పాటు బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈనెల 23న జరిగే గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని, నిర్వాహకులతో సమన్వయం చేసుకుని రూట్‌మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

రుద్రంగి ప్రభాత వార్త :రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యం కాగా.. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మోతీరాం నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి మోతే నితిన్ అనే యువకుడు అదృశ్యం అయ్యాడని, అతని తండ్రి మోతే భూమయ్య గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడని, బుధవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో తన కొడుకు వినాయక మండపం వద్ద నుండి ఎవరికి చెప్పకుండా స్కూటీపై వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తండ్రి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతపన్నట్లు ఎస్ఐ తెలిపారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజని ఎడపల్లి పరశురామ్ గారు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌పై గతంలో వివిధ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, తెలంగాణ ప్రజల చారిత్రక భావోద్వేగాలకు అనుగుణంగా ఈ రోజును అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, సీనియర్ నాయకులు గుడి రవీందర్ రెడ్డి, స్థంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు రాజేంద్రప్రసాద్ , మెరుపుల గంగాధర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు పసికంటి వెంకటేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వంతల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు తిప్పరవేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు స్వామి కుమార్, కిరణ్, అనిల్, కళ్యాణమనీల్ బుర్ర ప్రదీప్ ,రజినీకాంత్,రాజు, దూస శ్రీకాంత్ ,ప్రసాద్, మహేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

వేములవాడ ప్రభాత వార్త: విశ్వకర్మ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో విశ్వబ్రాహ్మణులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాచీన కాలంలోనే విశ్వకర్మ అద్భుతమైన నిర్మాణాలను చేపట్టి తన నైపుణ్యాన్ని చాటారని అన్నారు. ఇళ్ల నిర్మాణం, చెక్క, లోహ, స్వర్ణకార వృత్తుల్లో విశ్వబ్రాహ్మణులు కొనసాగిస్తున్న సంప్రదాయ నైపుణ్యం అభినందనీయమన్నారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

కొనరావుపేటలో ప్రజా పాలన దినోత్సవం..

కోనరావుపేట ప్రభాత వార్త ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, తాసిల్దార్ వరలక్ష్మి మండల ప్రజా పరిషత్ కార్యాలయం,లో ఎంపీడీవో స్మిగ్ధా రెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు ప్రభుత్వ పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పలు కార్యాలయాల్లోనూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామ ప్రధాన కూడలి వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రేణుక, కుమ్మరి దిలీప్, పుల్కామ్ ప్రశాంత్, శ్రీగదా వేణు తదితరులు పాల్గొన్నారు.

నిలువ నీడ కోల్పోయిన నిరుపేద కుటుంబం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం కురిసిన వర్షానికి ఒక నిరుపేద కుటుంబం నిరాశ్రయులయ్యారు.రుద్రంగి మండల కేంద్రంలోని 9వ వార్డు, సార్గమ్మ గుడి పక్కన నివాసం ఉంటున్న మంచె బుచ్చిలింగం ఇల్లు వర్షం ధాటికి పూర్తిగా కూలిపోయింది.మట్టి గోడలతో నిర్మించిన పాత ఇల్లు వర్షపు నీటికి నాని ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంట్లోని సామానులు, నిత్యవసర సరుకులు, బియ్యం, బట్టలు అన్నీ వర్షంలో తడిసి పూర్తిగా ధ్వంసమయ్యాయి. నిలువ నీడ లేకుండా కుటుంబం వీధిన పడింది.రోజు కూలీ చేసుకుని జీవనం సాగించే బుచ్చిలింగం కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం.సొంత స్థలం ఉన్నా పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.





నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ..

వేములవాడ ప్రభాతవార్త: ఈ నెల 23న వేములవాడలో వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. గుడి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితేతో కలిసి గురువారం పరిశీలించారు.వేములవాడలో మొత్తం 311 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిమజ్జనానికి స్టేజ్, విద్యుత్ దీపాలు, వైద్య, అగ్నిమాపక సేవలు, క్రేన్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కేసీబీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్, కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమన్న హుండీ ఆదాయం కోటి 81 లక్షలు..



వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 28 రోజుల హుండీ లెక్కింపు పూర్తయింది. రెండు రోజుల పాటు నిర్వహించిన లెక్కింపులో రెండో రోజు రూ.1,81,14,128 నగదు ఆదాయం వచ్చింది. రెండు రోజులు కలిపి మొత్తం నగదు ఆదాయం రూ.3,72,78,809గా నమోదైంది. అలాగే మొత్తం 201.400 గ్రాముల బంగారం, 16.600 కిలోల వెండి లభించింది. లెక్కింపు ప్రక్రియను ఈవో రమాదేవి, డీఈవో నవీన్ కుమార్ తదితర అధికారులు పర్యవేక్షించారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ప్రజాపలన దినోత్సవంలో భాగంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా ప్రజాపలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, నీరటి ప్రదీప్, ఆత్మ కమిటీ మెంబర్ గుంటి తిరుపతి ,బాలగోని వెంకటేష్, నాయకులు పిట్టల రమేష్, మెరుపుల జలంధర్, కొలుపుల ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

చందుర్తి: ప్రభాతవార్త చందుర్తి మండలం రామన్న పేట ప్రాథమికోన్నత పాఠశా లలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు ఊరడి మధుసూదన్ రెడ్డి ని గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం సన్మానించారు. మధుసూ దన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో సర్పంచి పోతరాజు భారతి నగేష్ ఆధ్వర్యంలో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్.మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య వార్డ్ వార్డు సభ్యులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు,




పేదలకు అండగా సీఎం సహాయ నిధి

రూ.20 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందింది. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.20 లక్షల విలువైన 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యం, వైద్య ఖర్చులు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.





ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, సంబంధిత ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరుకలు..

ప్రభాత వార్త కోనరావుపేట కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాల నకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్నారు.అని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు మంగళవారం కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్ తోపాటు పలువురు ప్రభుత్వ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సింగిల్ విండో చైర్మన్ కు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త కోరేం సింగిల్ విండో చైర్మన్ గా నియామకమైన వన్నెల మమత రమణారెడ్డి ని కోరేం సింగిల్ విండో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ , బోయినిపల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ. సాంబ లక్ష్మిరాజు, కాంగ్రెస్ నాయకులు ఏం రెడ్డి.సురేందర్ రెడ్డి. జవ్వాజి ధనుంజయ్ నేరెళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ స్నేహంతో మట్టి గణపతి పూజలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా మట్టి గణపతిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతిని పూజిస్తున్నామన్నారు. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగదని, భక్తితో పాటు సామాజిక బాధ్యతను కూడా చాటుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బొజ్జ గణపయ్యకు భక్తిశ్రద్ధలతో పూజలు అందించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా శేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామ గౌడ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా ఉయ్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ఉయ్యాల బాలాజీ, క్యాషియర్ గా నాగుల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల తిరుపతి, కార్యదర్శిగా బొడిగ నవీన్, గౌరవ అధ్యక్షులుగా నాగుల ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బత్తిని లక్ష్మయ్య, ఉయ్యాల బాలరాజు, వంగ తిరుపతి, బండారి మహేందర్, నాగుల పరుశురాం, ఉయ్యాల అనిల్, చింతలకోటి పరశురాం, చింతలకోటి రమేష్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో వార్డు సభ్యులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు ఎంతో సేవలు చేస్తున్నారని వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యులకు గౌరవ వేతనాలు, ప్రత్యేక ఇన్సూరెన్స్, వార్డు సభ్యులు అకాల మరణం చెందితే వారికి పరిహారం లాంటి పలు అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. త్వరలో ఇందిరా పార్కు వేదికగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మద్యం మత్తులో యువకుడి మృతి

మర్రిపల్లిలో విషాద ఘటన.. కేసు నమోదు



వేములవాడ రూరల్ ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రె అవినాష్ (22), తండ్రి శంకరయ్య, మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. అవినాష్ తన వృత్తి ద్వారా వచ్చిన ఆదాయాన్ని మద్యం సేవించేందుకు, ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మద్యం సేవించడం మానుకోవాలని తల్లిదండ్రులు పలుమార్లు సూచించినప్పటికీ అతడు వినలేదని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మద్యం సేవించిన అనంతరం ఇంట్లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

వేములవాడ వార్త



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సత్యం పరామర్శ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మంగళవారం బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన తాళ్లపల్లి లత పుట్టుకతో అంగవైకల్యంతో ఉన్న నలిమెల మహేందర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. కష్టకాలంలో ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మార్కెట్ చైర్మెన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , సెస్ డైరెక్టర్ కొట్టే పల్లి సుధాకర్ సర్పంచులు నల్ల మోహన్ , నాయకులు రమణ రెడ్డి , కొలుపుల ప్రవీణ్,సింగల్ విండో డైరెక్టర్ సతీష్ ,రమేష్ ,నగేష్ ,ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, సాంబ లచ్చయ్య,ముచ్చ శేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ,నాగార్జున, అతికం చంద్రయ్య గౌడ్,గంగయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త :: బోయిన్ పల్లి మండలం లోని స్తంభం పల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు ప్రబల కుండా ఉండాలంటే అప్రమత్తత అవసరం అని తెలిపారు.ఇళ్ల వద్ద ఖాళీ డబ్బాల్లో వర్షం నీళ్లు నిలవకుండా చేయాలని,దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ మోతీరాం నాయక్.

రుద్రంగి ప్రభాత వార్త :ప్రభుత్వ ఆస్తులు ఎవరు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోతీరాం నాయక్ హెచ్చరించారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దర్నా ఎల్లయ్య అనే వ్యక్తి నాగారం చెరువుకు వెళ్ళే దారిని ధ్వంసం చేసాడంటూ ఇదే గ్రామానికి చెందిన నంద్యాడపు అంజయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించాడు. భాదితునికి నాగారం చెరువుకు వెళ్ళే దారిలో రెండున్నర ఎకరాల సాగుభూమి ఉందని, అతను ప్రతి రోజు ఆ పొలం వద్దకు వెళ్తడని, అటుగా వెళ్ళకుండా ఆ భూమి నాదంటూ దారిని జేసిబీ తో ధ్వంసం చేసాడని, ఎందుకు ఇలా చేసావని భాదితుడు అడుగగా దుర్భుషలాడని భాదితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్ళి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



హామీలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన అమలు చర్యలు ప్రకటించాలి

తెలంగాణ టీచర్స్ యూనియన్ ఎద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజేందర్



కుమ్ముత్తారం, ప్రభాతవార్త:

హామీలతో కాలయాపన చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన అమలు చర్యలు ప్రకటించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజేందర్ కుల్ల గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో జరగనున్న జెఏసీ సమావేశం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఎంతో ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. పీఆర్సీ ప్రక్రియను వెంటనే ప్రారంభించి స్పష్టమైన కాలపరిమితిని నిర్ణయించాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే ప్రకటించడంతో పాటు బకాయిల చెల్లింపునకు షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించేందుకు స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను శాఖల వారీగా గుర్తించి తక్షణ గడువు ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల విషయంలో రాజీ పడకుండా జెఏసీ స్పష్టమైన వైఖరి తీసుకోవాలని, మాటలు కాకుండా అమలు తేదీలు, కాలయాపన కాకుండా కాలపరిమితి కావాలని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయాలు, కాలపట్టిక లభించని పక్షంలో జెఏసీ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమ కార్యక్రమాలను దశలవారీగా ప్రకటిస్తుందని హెచ్చరించారు.

సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది

ముత్తారం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

ముత్తారం మండల కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ముత్తారం, ప్రభాతవార్త:

సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ముత్తారం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు. ముత్తారం మండల కేంద్రంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ముత్తారం విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి, విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, ఉపసర్పంచ్ అమ్ము రజితశ్రీనివాస్, ముత్తారం మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమోళి, ఆరో వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మిదేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విశ్వకర్మ భగవాన్‌ను స్మరించుకుంటూ విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, విశ్వబ్రాహ్మణుల ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, ఉపసర్పంచ్ అమ్ము రజితశ్రీనివాస్, మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు కుక్కల చంద్రమోళి, ఆరో వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మిదేవేందర్‌లను ముత్తారం విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ అధ్యక్షులు కాశిపోజ్జుల తిరుపతి చారి, గౌరవ అధ్యక్షులు బసవత్తుల రమేష్ చారి, సంఘ సభ్యులు అలువోజు రవీందర్ చారి, అలువోజు సంపత్ చారి, కాశిపోజ్జుల వీరచారి, అలువోజు మల్లయ్య చారి, అలువోజు మహేందర్ చారి, అలువోజు సుధాకర్ చారి, రామగిరి సంతోషం, విజయ గిరి శ్రీనివాస్, అలువోజు రాజు చారి, అలువోజు రాకేష్ చారి, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మండలం నాగారం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గురువారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మొదటి రోజు కార్యకలాపాల్లో భాగంగా ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేసి, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మూలస్థాయిలోనే 4 రకాలుగా వ్యర్థాలను వేరు చేయడం వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే స్వచ్ఛత జ్ఞాన యాత్ర నిర్వహించి, జల సంచయ్ సంవాద్ ద్వారా నీటి సంరక్షణ, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించడంతో పాటు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. అనంతరం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరుకల లలిత వెంకట స్వామి, వార్డు సభ్యులు తోకల శైలజ అనసూరి సత్తమ్మ బూడిద శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర వియోచన దినోత్సవ వేడుకలు

ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం లో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం మరియు ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.కొండు లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మరియు ప్రపంచ ఆర్కిటెక్ విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తిని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్మికునికి విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన 399 రోజులకి తెలంగాణకి నిజాం రాజుల నుండి విమోచనం కలిగి భారతదేశంలో కలిసిందన్నారు. తెలంగాణకి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే విమోచనం కలిగిందని ఈ సందర్భంగా ఆ మహానీయుడిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. అన్నిట్లో అనుభవజ్ఞుడైన పటేల్ జి ని దేశానికి తొలి ప్రధాని కావలసిన ఆ మహనీయున్నీ ఆయనకు వచ్చిన ఓట్లను చోరీ చేసి తొలి ప్రధానిగా నెహ్రూ గద్దెను ఎక్కారన్నారు. ఇది దేశంలో జరిగిన తొలి ఓటు చోరీ అని, అసలు ఓటు చోరీ సృష్టికర్తలే ఇప్పుడు ఓటు చోరీ గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. పటేల్ జి సేవలను గుర్తించిన మోడీ ప్రభుత్వం అతనికి దేశంలోనే అత్యంత పెద్దదైన విగ్రహాన్ని కట్టించి ఆయనకి గౌరవాన్ని కల్పించిం దన్నారు. మరియు దేశ సేవకై పుట్టి తన జీవితాన్నే దేశ సేవకు అంకితం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మరియు వారి నాయకత్వంలో పనిచేయడం అదృష్టమని వారన్నారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ అవినీతి పాల నుండి విముక్తి కలిగించిన మోడీ రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు కూడా కాంగ్రెస్ పాలన నుండి విముక్తిని కలిగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, మహిళా అధ్యక్షురాలు రోడ్డ వరలక్ష్మి, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, బీజేవైఎం అధ్యక్షుడు మైద్నా సందీప్ కార్యదర్శి కొత్త కమలాకర్, కొప్పుల రవీందర్ రావు, యువ నాయకులు చందు, కలికోట రమణ చారి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంథని వార్త





మంథని లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:

సెప్టెంబర్ 17 ప్రజాపాల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని లో ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుక నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు ఎగురవేశారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచ్ లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాదాడి ప్రభాకర్ రెడ్డి ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాణిక్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గురువారం హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మాణిక్యమ్మ మృతి కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

దర్యాపూర్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త



: ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క శేఖరాలు, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ సుజాత, ఆశావర్కర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

గణేష్ ఉత్సవాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం

బుగ్గారం ప్రభావార్త

బుగ్గారం మండలంలో గురువారం రోజున గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు బుగ్గారం ఎస్ఐ జి.సతీష్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ధర్మపురి సీఐ ఏ. రామ్ నరసింహారెడ్డి హాజరై మండపాల నిర్వాహకులకు గణేష్ ఉత్సవాల సమయంలో పాటించాల్సిన శాంతిభద్రతలు, భద్రతా జాగ్రత్తలు, విద్యుత్ భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.డిజె సౌండ్‌కు ఎలాంటి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను ప్రశాంత



వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా మరియు పరస్పర సహకారంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమంత్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ గణేష్, మండపాల నిర్వహకులు, అన్ని గ్రామాల సర్పంచులు, రాజకీయ

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిగొల్లపల్లి, ప్రభాతవార్త:

పోషకాహారంతోటే రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపి ఓ వీరలక్ష్మి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి అంగన్వాడీ సెక్టార్ పరిధిలోని లక్ష్మీపూర్ 1 కేంద్రం లో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కాసం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీడీపీవో వీరలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి ప్రాధాన్యతను వివరించారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, మిల్లెట్స్, క్యారెట్, బీట్‌రూట్‌తో పాటు వివిధ రకాల పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీవో వీరలక్ష్మి తెలిపారు.ప్రతి ఇంటిలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకుని, స్వయంగా పండించిన ఆకుకూరలు, కూరగాయలను వినియోగించాలని సూచించారు. చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు



పంపించి ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి, సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉప సర్పంచ్ సంగం రజితతిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, సూపర్‌వైజర్ జానకి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు మేడవరం స్వప్న, అనాల తిరుమల, ఆయా లక్ష్మి, ఆశా కార్యకర్త రాధ, గర్భిణులు, తల్లులు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం..
బాధిత కుటుంబాలకు పరామర్శ

గొల్లపల్లి మండలంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడిగాలి పర్యట

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రమాదాల కారణంగా గాయపడిన వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సంగెం తిరుపతి కుమార్తె అభినయశ్రీ వివాహం నితిన్‌తో ఇటీవల జరిగింది. గురువారం లక్ష్మీపూర్ గ్రామానికి వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.మల్లన్నపేట గ్రామానికి చెందిన భీమ రెడ్డి, నస్పూర్ రాజన్న, గుండా సురేష్, భీమ రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో, ఇతర కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అదే గ్రామానికి చెందిన మద్దెల గోవర్ధన్ ప్రమాదవశాత్తు చేయి విరగడంతో విషయం తెలుసుకున్న మంత్రి ఆయనను పరామర్శించి ఆరోగ్య



పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వెంగళపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో మంత్రి ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందుతున్న తీరుపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు.మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్, గొల్లపల్లి ఉప సర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచులు కాసం రాజశేఖర్, మేడిపల్లి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శులు చిర్ర దిలీప్, తడగొండ విజయ్, మాజీ సర్పంచ్ సరసాని తిరుపతిరెడ్డితో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు

ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.

. వైభవంగా విశ్వకర్మ విగ్రహ ఊరేగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రీ మాత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గాయత్రీ మాత విశ్వకర్మ సంఘ భవనంలో విశ్వకర్మ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చెక్కతో ప్రత్యేకంగా తయారు చేసిన శ్రీ విశ్వకర్మ స్వామివారి విగ్రహానికి ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్వామివారి విగ్రహాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు తీసుకువచ్చి అక్కడి నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా వైభవంగా ఊరేగింపుగా ఊరేగించారు.ఊరేగింపులో మహిళలు కోలాటాలు ఆడుతూ, యువతీ యువకులు డీజే పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వీధులు భక్తుల సందడితో కళకళలాడాయి.ఈ



సందర్భంగా అధ్యక్షులు పోలుకల రాజగణేష్ మాట్లాడుతూ.. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దేవరకొండ కరుణాకర్, మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,శ్రీకోటి నీలకంఠం, సజ్జనపురవి, సందీప్ ,లక్ష్మణాచారి, భూమయ్య చారి , సంఘ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఘనంగా బలరామ జయంతి వేడుకలు



బుగ్గారం ప్రభావార్త

బలరామ జయంతిని పురస్కరించుకుని బుగ్గారం మండల భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం ప్రతినిధులు జెండాను ఎగురవేసి బలరాముడికి పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, పాడి పరిశ్రమ ప్రోత్సాహంపై చర్చించారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం మండల ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

బుగ్గారం ప్రభావార్త

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సగౌడ్, పార్టీ నాయకులు, గ్రామస్తులు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ.

ధర్మపురి, ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బాధితుడి కుటుంబానికి ధర్మపురి



కి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.రెండు నెలల క్రితం దుబ్బయ్య తన కుమార్తెతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్రంగా గాయపడ్డారు. వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సదరు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొరిడె కిరణ్‌కుమార్, రంగ హరినాథ్, రంగు లక్ష్మీనరహరి, పప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్ కమిషనర్‌కు మొక్కను అందజేసి, స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చారిత్రక దినమని అభివర్ణించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తదనంతరం నిజాం పాలన నుంచి విముక్తి పొంది తెలంగాణ భారత యూనియన్‌లో విలీనమైన ఈ తేదికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అప్పట్లో ఈ చారిత్రక పరిణామం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం అంకితభావంతో పనిచేస్తుందని భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, సౌభాగ్యానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ అధికారిక వేడుకల్లో అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏవో శ్రీనివాస్, ఆరఐలు మల్లేశం, దామోదర్, రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ ఐలు, ఆర్ ఎస్ ఐలు, సీపీఓ సిబ్బంది, పాల్గొన్నారు.



వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి పెద్దపీట

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: వెయ్యి రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తూ సోలార్ ప్రాజెక్టులు చేపట్టామని, వైద్య రంగంలో ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని వివరించారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరికలైన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, రూ.82 కోట్లతో నాలుగు వరుసల బైపాస్ రోడ్డు మంజూరైందని వెల్లడించారు. టీజీఐపాస్ ద్వారా కొత్త పరిశ్రమలకు అనుమతులు, జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తున్నామని, రత్నాపూర్‌లో రూ.700 కోట్లతో కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, ఏసీపీ జి. కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని జూలపల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై కార్యక్రమంలో పాల్గొన్న వారు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ా్ంతులు, కూలీలు, మహిళలు,యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబు దారీతనంతో కూడిన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ప్రజా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందించడమే ప్రజా పాలన దినోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోషాలు, సింగిల్ విండో డైరెక్టర్లు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



పరిరక్షణే పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యం

కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, సీపీవో కార్యాలయంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ప్రజాస్వామిక భారత సమాఖ్యలో అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, చట్టబద్ధ పాలన, సమాజ శాంతిభద్రతల పరిరక్షణే పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని అన్నారు. పౌరులందరికీ సత్వర న్యాయం అందించేందుకు, పారదర్శకతతో కూడిన పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, కమిషనరేట్ పరిపాలనా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ట్రినిటీ విద్యార్థినికి రజత పతకం

కొత్తపల్లి,సెప్టెంబర్ 17(ప్రభాతవార్త) కరీంనగర్ నగరం సాలేహేనగర్ లోని ట్రినిటీ - ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని టి. మనస్వి 70వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ లో రజత పతకం సాధించింది పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి విద్యార్థిని మనస్విని అభినందిస్తూ, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు ట్రినిటీ సరైన వేదికను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా మాట్లాడుతూ జిల్లా జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించేలా నిరంతరం ప్రోత్సహిస్తామని తెలిపారు విద్యార్థినికి మార్గదర్శకత్వం చేసి సహకారం అందించిన పి ఈ టిలు సర్దార్ సురేందర్ సింగ్ అంజనేయులులను అభినందించారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని తేలుకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను నాయకులు వివరించారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం,విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు కత్తెర్ల హరీష్,అడ్డగుంట ధర్మరాజు, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సంగెం వేణుగోపాల్,వార్డు సభ్యులు మడ్డి నరేష్,పిల్లి సంపత్, గుజ్జేటి సంపత్, కోడూరి చంద్రమోళి,గోనెల కిషన్,బోనాల సాయి తదితరులు పాల్గొన్నారు.

విత్తన బంతులతో మోదీ చిత్రపటం 2 వేల విత్తన బంతులతో ప్రధానికి బ్లెస్సి వినూత్న శుభాకాంక్షలు



కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఏడో తరగతి విద్యార్థిని దొబ్బల ప్రకృతి బ్లెస్సి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపింది. మర్రి, రాగి విత్తనాలతో తయారు చేసిన సుమారు 2 వేల విత్తన బంతులతో ప్రధాని చిత్రపటాన్ని రూపొందించింది. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బ్లెస్సి ఏడో తరగతి చదువుతోంది. ఆమె తండ్రి ప్రకృతి ప్రకాష్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల నుంచి స్ఫూర్తి పొందిన బ్లెస్సి చిన్ననాటి నుంచే మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, విత్తనాలను సేకరించడం వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ‘ఏక్ పేడ్ మా కే నామ్’ పిలుపుతో బ్లెస్సి పర్యావరణ పరిరక్షణపై మరింతగా దృష్టి సారించింది. తాను మొక్కలు నాటడంతో పాటు పాఠశాలలోని తోటి విద్యార్థినులను కూడా మొక్కలు నాటి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహిస్తోంది. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని తనదైన రీతిలో శుభాకాంక్షలు చెప్పాలనే ఉద్దేశంతో బ్లెస్సి ఈ విత్తన బంతులను సిద్ధం చేసింది. సుద్దాల గ్రామంలో వాటితో ప్రధాని చిత్రపటాన్ని రూపొందించి తన అభిమానాన్ని చాటుకుంది. పర్యావరణ పరిరక్షణ సందేశంతో కూడిన ఈ వినూత్న ప్రయత్నం స్థానికంగా ఆకట్టుకుంది.

జగిత్యాల తెలంగాణ భవన్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

జాతీయ జెండా ఎగురవేసిన బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..

తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి.. నివాళులు..





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ భవనం తెలంగాణ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి, గీతాలాపన చేశారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.జై తెలంగాణ..కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి తెలంగాణ అమరవీరులకు జోహార్..జోహార్..అంటూ నినాదాలు చేశారు..భారత్ దేశానికి 1947 లో స్వాతంత్రం లభిస్తే తెలంగాణకు నిజాం దోపిడి నుండి సెప్టెంబర్ 17 న విముక్తి లభించింది. తెలంగాణ విమోచన పోరాటం తెలంగాణ ఉద్యమానికి మూలం. 1948 నుండి 1956 వరకు తెలంగాణలో స్వేచ్ఛ పాలన సాగింది. బలవంతంగా 1956లో ఆంధ్ర రాష్ట్రం తో తెలంగాణ ప్రాంతాన్ని కలిపారు. తొలి దశలో ఉద్యమించిన ఆశించిన ఫలితం పొందేలేదు.. కెసిఆర్ తన డిప్యూటీ స్పీకర్ పదవినీ త్యాగం చేసి, ఉద్యమానికి బలం చేకూర్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్రం అంటేనే కెసిఆర్..అనే విధంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారు. ఎవరు ఊహించని రీతిలో గ్రామాల్లో అభివృద్ధి చేశారు. గిరిజనులకు 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్ కల్పించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తిని నాలుగింతలు చేశారు. 24 గంటలు ఉచిత విద్యుత్ పంపిణీ చేశారు. రేవంత్ రెడ్డి కి పాలన చేతగాక విద్యుత్ కోతలు పెడుతున్నారు.. కెసిఆర్ దూర దృష్టి తో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను కరువు కాలంలో ఉపయోగపడేలా నిర్మాణం చేపట్టారు. రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువ ద్వారా సాగుకు నీరందించారు. అన్నారం సుందిల్ల వినియోగించుకోవచ్చు అని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు పేర్కొన్నారు.మేడిగడ్డకు సంబంధం లేకుండా కన్నెపల్లి నుండి నీరు తరలించే అవకాశం ఉన్న.. నీటిని పంపింగ్ చేయకపోవడంతో కాలువల్లో నీరు లేక భూగర్భ జల మట్టం తగ్గిపోయింది. విద్యుత్ కోతలతో బావుల్లో నీటిని వినియోగించుకోలేకపోతున్నారు.అధిక దిగుబడి వస్తె ధాన్యం కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు ఉపయోగించే యూరియా పై యాప్ పేరిట ఆంక్షలు పెట్టారు.ఉమ్మడి రాష్ట్రంలో యూరియా కోసం చెప్పులు క్యూ పెట్టిన పరిస్థితి రేవంత్ రెడ్డి పాలనలో పునరావృతం అవుతుంది.ప్రధాన ప్రతిపక్షం 22 ఏ పై చర్చించాలి అంటే.విచారణ కేసీఆర్ ఫామ్ హౌస్ అంటూ చర్చ మొదలుపెట్టారు.. విచారణ చేస్తామంటే రేవంత్ రెడ్డి నీ మూడేళ్ల ఎవరు అడ్డుకున్నారు..అని ప్రశ్నించారు.కెసిఆర్ ఫామ్ హౌస్ ఆస్తి 67 ఎకరాలు.. కేటీఆర్ ఫామ్ హౌస్ 123 ఎకరాలు మాత్రమే.. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు 300ల ఎకరాలకు పైగా భూమి ఉంది. ఫామ్ హౌస్ లో వ్యవసాయం సాగు చేస్తున్నారు..ఉద్యానవన సాగులో కెసిఆర్ ఆదర్శంగా తీసుకోవాలి.ఆంధ్ర ప్రాంతానికి తాకట్టు పెట్టిన తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగించిన తెలంగాణ ప్రదాత కెసిఆర్..పదవులు తృణ ప్రాయంగా త్యాగం చేసి, తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణవ్రాష్ట్రాన్ని సాధించారు. గిరిజనులకు 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్ కల్పించారు.తెలంగాణ్ రాష్ట్ర భవిషత్ కేసీఆర్.. కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..కమ్యూనిస్టుల సాయుధ పోరాటంతోపాటు సర్దార్ వల్లభాయి పటేల్ తెలంగాణను భారత దేశంలో విలీనం చేశారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు నిజమైన స్వాతంత్రం సెప్టెంబర్ 17 న లభించింది.తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తి తో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.పదేళ్ల లో కెసిఆర్ బంగారు పాలన సాగించారు. రేవంత్ రెడ్డి పాలన నిజాం పాలనను తలపిస్తుంది. పేదల భూములు దోచుకుంటున్నారు. తెలంగాణ రాష్టానికి కేసీఆర్ పాలనే రక్షణ..

తండాల అభివృద్ధికి కేసీఆర్ హయాంలోనే పెద్దపీట..

గంగారాం తండాలో ఘనంగా తెలంగాణ గిరిజన ఆత్మగౌరవ సభ..

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శలు

కొడిమ్యాల, ప్రభాతవార్త : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం సూరంపేట-గంగారాం తండాలో తెలంగాణ గిరిజన ఆత్మగౌరవ సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కొడిమ్యాల మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తండా పొలిమేరల్లో రవిశంకర్‌కు గ్రామస్థులు, యువకులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ పాదయాత్రగా ఆయనను గ్రామ పంచాయతీ భవనం వరకు తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన తండావాసులు, మహిళలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు అవకాశం కల్పించడంతో పాటు, గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచామని తెలిపారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకులాలను విస్తరించామని పేర్కొన్నారు. గంగారాం తండాలో తన హయాంలో కరోనా కష్టకాలంలోనూ రూ.70 లక్షలతో సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.4 లక్షలతో సేవాలాల్ మందిరం నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. అలాగే పోతారం నుంచి శ్యామల చెరువు వరకు రూ.15 కోట్లతో సాగునీటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన పలు హామీలు అమలుకు నోచుకోలేదని రవిశంకర్ విమర్శించారు. రైతుబంధు పెంపు, రుణమాఫీ, బోనస్, అంబేద్కర్ అభయహస్తం కింద సాయం, తండాలకు అభివృద్ధి నిధులు వంటి హామీలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతులకు గతంలో అందిన విద్యుత్ సరఫరాపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఆయన విమర్శించారు. ఇటీవల వర్షాలకు తెగిపోయిన శ్యామల చెరువును బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే పునరుద్ధరిస్తామని, తండాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లుల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



అనంతరం పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో కొడిమ్యాల మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గంగారాం తండా ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు పంపిణి

మంథని రూరల్ ప్రభాతవార్త: మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తొలుత జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామ ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులు ప్రజలందరికీ అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దుల్లా శ్రీధర్ బాబు కు గ్రామ ప్రజల పక్షన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం,కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





ఘనంగా ప్రజా పాలన దినోత్సవం...

అధికారిక కార్యాలయంలో జెండా ఆవిష్కరణ...



బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖిప్రజా పాలన దినోత్సవఖి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ప్రజా పాలన దినోత్స వాన్ని పురస్కరించుకుని అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మండల పంచాయతీ కార్యాలయం, మండల రెవెన్యూ ఆఫీస్ మరియు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల కార్యాల యాల్లో ఆయా విభాగాల అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందిం చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ ఈ వేడుకలు కోలాహలంగా సాగాయి. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ,ప్రత్యేక అధికారి, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాలక వర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పుం ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

సారంగాపూర్ ప్రభాత వార్త : గిరిజనులకు రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు పై మేడారం తండా, ధర్మ నాయక్ తండాలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటాలకు గిరిజనులు క్షీరాభిషేకం నిర్వహించారు. ధర్మ నాయక్ తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ ఆలయం, మెరమ్మ యాడి ఆలయాల్లో గిరిజనులతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి, కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా 2022లో తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజనుల హక్కుల కోసం పోరాడుతాం: మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను గిరిజనులకు అందించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిందన్నారు. **తండాల అభివృద్ధికి కేసీఆర్ కృషి: మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్** ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ తండాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు గిరిజనులకు రిజర్వేషన్లు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు భారతి, సంతోష్, రమేష్,నాయకులు భాస్కర్ నాయక్, తేలు రాజు, గంగారెడ్డి, సత్యం రావు, చిరంజీవి, అరుణ్, ప్రసాద్, జగన్, రాజమల్లు, శ్రీనివాస్, మహేష్, గంగాధర్ నాయక్, విక్రం, సుమన్, అనంతుల గంగారెడ్డి, సాంబారి గంగాధర్, మొగిలి, పూర్ణచందర్ రెడ్డి, మునీందర్ రెడ్డి పాల్గొన్నారు.

